జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 26 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 172 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## చైనా ఉపాధ్యక్షుడితో అజిత్ ధోబాల్ భే

### పర్యటనలో హాన్ జెంగ్‌తో ద్వైపాక్షిక సమావేశం

### భారత్- చైనా సరిహద్దు సమస్యలపై చర్చ!

న్యూఢిల్లీ,ఆగస్టు 25(ప్రజాజ్యోతి): రెండు రోజుల చైనా పర్యటనలో ఉన్న జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ మంగళవారం చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరు దేశాల

మిగతా 2లో..

## పదిరోజులుగా భారీగా పెరిగిన బంగారం

ముంబై,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): పసిడి ప్రియులకు మంగళవారం స్వల్ప ఊరట లభించింది. గత కొన్ని రోజులుగా వరుసగా పెరుగుతున్న బంగారం ధరలకు నేడు బ్రేక్ పడింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.220 తగ్గి రూ.1,63,750కు చేరగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.200 తగ్గి రూ.1,50,100 వద్ద ఉంది. అయితే ఈ తగ్గుదల

మిగతా 2లో..

# వేటు పడింది!?

## కొండా సురేఖ, చిన్నారెడ్డి ఔట్?

- ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం
- నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు
- పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి
- కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ
- పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి
- కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు
- మీడియాతో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి



మంత్రి కొండా సురేఖతో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి కామెంట్స్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వీరిద్దరిపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు సూచించారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని నివేదికలో సూచించింది. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు పార్టీకి నష్టాన్ని కలిగించేలా ఉండటంతో సంబంధిత నేతలకు క్రమశిక్షణా కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వారి నుంచి వివరణ తీసుకున్న అనంతరం క్రమశిక్షణా కమిటీ రూపొందించిన నివేదికను టీపీసీసీ చీఫ్‌నకు అందజేశారు.

హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిక్షణ ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉ ండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ

మిగతా 12లో..

## త్వరత్వరగా మూసీ భూసేకరణ

### న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,ఆగస్టు 25(ప్రజాజ్యోతి): మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉ న్నతాధికారులు హాజరయ్యారు.

# పోరాడుతాం

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరాటం ఆగదు
- బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి' దీక్ష విరమణ
- రామచందర్‌రావుతో దీక్ష విరమింపజేసిన లక్ష్మణ్
- విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు
- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటల రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచందర్ రావు ఆరోగ్యం
- ఫీజులే చెల్లించరు.. విదేశీ విద్య ఎలా వస్తుంది
- లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా
- ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు



హైదరాబాద్,ఆగస్టు 25(ప్రజాజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'ఫీజుల బకాయి – బీజేపీ లడాయి' పేరుతో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చేపట్టిన దీక్ష ముగిసింది. రామచందర్‌రావుకు నిమ్మరసం ఇచ్చి బీజేపీ నేత లక్ష్మణ్ దీక్ష విరమింపజేశారు. దీక్ష విరమణకు వైద్యులు ఆయనను పరీక్షించినప్పుడు బీపీ 90/60కి పడిపోయింది. దీక్ష విరమించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. దీక్షా శిబిరంలో పాల్గొన్న బీజేపీ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ ఇక్కడ విద్యార్థులు, టీచర్లను పట్టించుకోలేదు కానీ విదేశీ విద్యాసంస్థలు తీసుకొస్తా అంటున్నారని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే వరకు బీజేపీ పోరు ఆగదని స్పష్టం చేశారు. దేశ ప్రజలను సీఎం రేవంత్ తప్పుదోవ పట్టిస్తున్నారని లక్ష్మణ్ విమర్శించారు. గతంలో చాలా సీఎంలకు పొలిటికల్ క్లియరెన్స్

మిగతా 12లో..

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

- ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి
- మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి
- నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు
- కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన

మిగతా 2లో..

## క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

- నిర్మాణానికి వడివడిగా అడుగులు
- 15 నియోజకవర్గాల్లో టెండర్ పక్రియ పూర్తి
- ఈనెల 27నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీ డ్రా
- మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం
- సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి
- ఇళ్ల లబ్దిదారులకు ఫైనల్ బిల్లులు విడుదల

హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ

మిగతా 12లో..




# సంపాదకీయం

## ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక యుద్ధం!

అమెరికా, ఇరాన్ యుద్ధంలో కొత్త అధ్యయం మొదలయ్యింది. ఇరాన్‌ను ఆయుధాలతో దెబ్బతీయడం కుదరని పని అని అమెరికాకు తెలిసొచ్చింది. దీంతో ఇక ఆర్థిక యుద్ధం మొదలు పెట్టింది. దీంట్లోనూ ప్రపంచ దేశాలను లాగే యత్నం చేస్తోంది. ఇరాన్‌తో సంబంధాలు పెట్టుకునే దేశాలపైనా ఆంక్షలు కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయుధంతో పోరాటమైనా, ఆర్థిక పోరాటమైనా తన పంతమే నెగ్గాలన్నది ట్రంప్ వాదనగా ఉంది. నేను చెప్పినట్లు వినాలన్న ధోరణితో అమెరికా ఇప్పుడు ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెం ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డి-డే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. ఇరాన్‌పై కొన్నినెలలుగా దాడులు చేసిన అమెరికా ఇప్పుడు ఆర్థికంగా వెన్నువిరిచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అంతర్జాతీయంగా ఇరాన్‌కున్న ఆర్థిక సంబంధాలను తెంచేయడమే లక్ష్యంగా అగ్రరాజ్యం కొత్త ఆంక్షలను ప్రకటించింది. టెహ్రాన్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, నగదు అక్రమ చలామణిలో దానికి తోడ్పడే దేశాలను డాలరు వ్యవస్థ నుంచి దూరం చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. దీనికి ఇరాన్ దీటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కోవడానికి తమ వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార చర్యలు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ పై అమెరికా ఆంక్షలు విధించడం కొత్తేం కాదు. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని బెసెంట్ ప్రకటించారు. అయితే యూఎస్ నుంచి ఎదురయ్యే ఒత్తిడిని తమ వాణిజ్య భాగస్వాములు గట్టిగా వ్యతిరేకిస్తారని టెహ్రాన్ విశ్వాసం వ్యక్తంచేసింది. ఈ మేరకు ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ గాలిబఫ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇతర దేశాలతో ఇరాన్‌కున్న సంబంధాలను తెగ్గొట్టే స్థితిలో అమెరికా లేదన్నారు. అమెరికన్ల ప్రగల్భాలను ఎవరూ నమ్మరు. అమెరికా ఆంక్షలప్రకటనను పరిగణనలోకి తీసుకోబోమని మా వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే మాకు సందేశాలు పంపారని పేర్కొన్నారు. యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీజాదేహ్ మాట్లాడుతూ.. అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణెళి కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరిం చలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హార్ముజ్ జలసంధి నుంచి చుక్కనూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చిచెప్పారు. మరోవైపు ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానీజాదేహ్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు మరో ఓటమి తప్పదు. వాషింగ్టన్ విధించిన కొత్త ఆంక్షలను ఎదుర్కోవ డానికి మా వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉంది. ఇరాన్ ప్రజలు, దేశ అధికారుల సంకల్పాన్ని పరీక్షించడానికి వారు చేయగలిగిందంతా చేశారు. కానీ ప్రతిసారీ విఫలమయ్యారని యూఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రోకెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది.

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.

ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ పక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్ధానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.



## పదిరోజులుగా భారీగా పెరిగిన బంగారం

మొదటిపేజీ తరువాయి..

వ

చూసి బంగారం ధరలు దిగివస్తున్నాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆగస్టు 16 నుంచి 25 వరకు కేవలం పది రోజుల్లోనే 24కె బంగారం 10 గ్రాములకు రూ.8,620, 22కె బంగారం రూ.7,900 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఇదే తరహా పరిణామం కనిపించింది. మూడు నెలలకు పైగా గరిష్ఠ స్థాయిని తాకిన తర్వాత స్పాట్ గోల్డ్ మంగళవారం కొద్దిగా వెనక్కి వచ్చింది. ఆగస్టు 25న దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం 24ఐ బంగారం గ్రాము ధర రూ.16,375. అంటే 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,63,750. 22ఐ బంగారం గ్రాము రూ.15,010, 10 గ్రాములకు రూ.1,50,100గా ఉంది. గత పదిరోజుల గణాంకాలను చూస్తే ఆగస్టు 20న ఒక్కరోజే 24 కె బంగారం గ్రాముకు రూ.430, 22కె బంగారం గ్రాముకు రూ.395 చొప్పున పెరిగింది. ఆగస్టు 21, 22, 24 తేదీల్లోనూ పెరుగుదల కొనసాగింది. అందుకే ఆగస్టు 25న కనిపించిన రూ.22, రూ.20 తగ్గుదల పెద్ద ట్రెండ్‌ను మార్చినట్లు చెప్పలేం. ఇతర మార్కెట్ డేటా కూడా బంగారం బలమైన అప్‌ట్రెండ్‌లో ఉన్న విషయాన్ని సూచిస్తోంది. ఆగస్టు 3న 24కె బంగారం 10 గ్రాములకు రూ.1,41,155 వద్ద కనిష్ఠంగా ఉండగా, ఆగస్టు 25 నాటికి రూ.1,63,437 స్థాయికి చేరింది. అంటే ఆగస్టులో ఇప్పటివరకు దాదాపు 15.8 శాతం పెరుగుదల నమోదైంది. 22ఐలోనూ దాదాపు ఇదే స్థాయి పెరుగుదల కనిపించింది. అయితే వేర్వేరు వెబ్‌సైట్లు, బులియన్ మార్కెట్‌లు, నగల దుకాణాలు అప్‌డేట్ చేసే సమయం, పన్నులు, స్థానిక ప్రీమియం వంటి కారణాలతో ఒకే రోజున చూపించే ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు. దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం హైదరాబాద్, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, పుణె వంటి నగరాల్లో 24కె బంగారం గ్రాము ధర సుమారు రూ.16,375గా ఉంది. చెన్నైలో రూ.16,398, ఢిల్లీలో రూ.16,390, వడోదర,అహ్మదాబాద్‌లో రూ.16,380గా ఉంది. 22ఐలోనూ నగరాల మధ్య స్వల్ప తేడాలే కనిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధరల మార్పులకు అంతర్జాతీయ ధరల పెరుగుదలతో పాటు డాలర్ కదలికలు, అమెరికా బాండ్ ఈల్డ్స్, సురక్షిత పెట్టుబడుల వైపు డిమాండ్ వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 24న అమెరికా దీర్ఘకాలిక రుణాల బైబ్యాక్ ప్రణాళిక, బాండ్ ఈల్డ్స్?డాలర్‌లో తగ్గుదల వంటి పరిణామాలు బంగారం ధరకు మద్దతుగా నిలిచాయి. అంతర్జాతీయంగా బంగారం మంగళవారం మూడు నెలల గరిష్ఠాన్ని తాకిన తర్వాత స్వల్పంగా వెనక్కి వచ్చింది. స్పాట్ గోల్డ్ ఔన్సుకు శ్రీ4,640.39 వద్ద ఉంది. అమెరికా ద్రవ్యోల్బణ డేటా, ఫెడ్ చైర్ కెవిన్ వార్ష్ జాక్సన్ హోల్ ప్రసంగం తదుపరి దిశను నిర్ణయించడంలో కీలకంగా మారనున్నాయి. అందుకే రాబోయే రోజుల్లో ధరల్లో వేగవంతమైన హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉంది.ఇప్పుడు చాలామంది మొబైల్ యాప్స్ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేస్తున్నారు. డిజిటల్ గోల్డ్ ధర సాధారణంగా అంతర్జాతీయ స్పాట్ ధర, దేశీయ బులియన్ ధర, రూపాయి మారకం విలువ, ప్లాట్‌ఫామ్ ప్రైసింగ్ వంటి అంశాల ఆధారంగా మారుతుంది. అందువల్ల ఒక యాప్‌లో కనిపించే కొనుగోలు ధర, విక్రయ ధర నగల షాపు రేటుతో అచ్చం ఒకేలా ఉండకపోవచ్చు. అంతేకాకుండా డిజిటల్ గోల్డ్‌లో మేకింగ్ ఛార్జీలు ఉండకపోయినా, కొనుగోలు,విక్రయ ధరల మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఇన్వెస్ట్‌మెంట్ ఉత్పత్తిగా చూడటం మంచిది. గతపది రోజుల గణాంకాలు స్పష్టమైన పెరుగుదల చూపుతున్నాయి. . నిపుణుల అంచనా ప్రకారం అంతర్జాతీయ బంగారం 4,500 స్థాయిని దాటి 4,600 వైపు కదిలే అవకాశం ఉందని అంచనా ఉంది.

## చైనా ఉపాధ్యక్షుడితో అజిత్ ధోబాల్ భే

మొదటిపేజీ తరువాయి..

నాయకులు చర్చలు జరిపారు. జాతీయ భద్రతా సలహాదారు ధోబాల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యిల మధ్య మంగళవారం 25వ విడత సరిహద్దు చర్చలు జరగనున్నాయి. అయితే అంతకుముందు అజిత్ ధోబాల్, చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో మధ్య ఈ సమావేశం జరిగింది. ఈ మీటింగ్ వివరాలను చైనాలోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. "ఆగస్టు 25న భారత్-చైనా సరిహద్దు సమస్యపై చర్చించేందుకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌ను కలిశారు. భారత్-చైనా సరిహద్దుపై ప్రత్యేక ప్రతినిధుల 25వ రౌండ్ చర్చలకు ముందు ధోబాల్, హాన్ జెంగ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతను బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు చర్చించారు. ఇరు దేశాల నాయకుల మధ్య కుదిరిన ఏకాభిప్రాయానికి అనుగుణంగా ఆర్థిక, రాజకీయ, బహుపాక్షిక వేదికలపై ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచడంపై చర్చలు జరిపారు." అని చైనాలోని ఇండియన్ ఎంబసీ తెలిపింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీల మధ్య ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు మంగళవారం జరగనున్నాయి. అలాగే సెప్టెంబర్ 12-13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దిల్లీకి రానున్నారు. దానికి ముందు చైనా నేతలు, అధికారులతో అజిత్ ధోబాల్ జరిపిన చర్చలకు చాలా ప్రాధాన్యం ఏర్పడింది. మరోవైపు, భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాల్లో సరిహద్దు, అరుణాచల్ ప్రదేశ్ అంశాలపై భేదాభిప్రాయాలు కొనసాగుతున్న తరుణంలో ఈ చర్చలు జరగడం గమనార్హం. 2020 గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత భారత్, చైనా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే అప్పటి నుంచి ఇరు పక్షాలు సంబంధాలను స్థిరీకరించే దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. గతేడాది టియాంజిన్‌లో జరిగిన రాజూ శిఖరాగ్ర సమావేశం వంటి కీలక అంతర్జాతీయ వేదికల వద్ద ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో దిల్లీ, బీజింగ్ మధ్య సంబంధాలు మెరుగుపడుతున్న తరుణంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ రెండు రోజుల చైనా పర్యటన చేపట్టారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, వాంగ్ యీతో భేటీ కానున్న నేపథ్యంలో చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ సోమవారం కీలక వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్ నగర శివార్లలో అక్రమ పాన్ మాసాల తయారీ

హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అక్రమ పాన్‌మసాలా, పొగాకు తయారీ కేంద్రం గుట్టును సెంట్రల్ జీఎస్టీ అధికారులు రట్టు చేశారు. హైదరాబాద్ నగర శివార్లలో ఓ షెడ్‌లో రహస్యంగా వీటిని అక్రమంగా తయారీ చేస్తున్నట్లు వారికి సమాచారం అందింది. ఈ సందర్భంగా కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడిని హైదరాబాద్ ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. అతడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని కోర్టు విధించింది. ఆగస్టు 20వ తేదీన ఈ కేంద్రంపై సీజీఎస్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సుమారు 5,500 కిలోల ప్యాక్ చేసిన పాన్ మసాలా, పొగాకు నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 76 లక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. ఈ దాడుల్లో 2,015 కిలోల పాన్ మసాలా మిశ్రమంతోపాటు 810 కిలోల పొగాకు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా 40 ఎఫ్ఎఫ్ఎస్ ప్యాకింగ్ యంత్రాలను సీజ్ చేశారు. కేంద్రంలో 56 మంది కార్మికుల పని చేస్తున్నట్లు గుర్తించారు. పలు బ్రాండ్లతో పాటు పేరు లేని పాన్ మసాలా, జర్దాను తయారీ చేస్తున్నట్లు సీజీఎస్టీ అధికారులు కనుగొన్నారు. ఈ అక్రమ ఉత్పత్తుల రవాణాకు వినియోగిస్తున్న రెండు వాహనాలు సీజ్ చేశారు. భారీగా ప్యాకింగ్ మెటీరియల్‌తోపాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇక జీఎస్టీ, హెచ్ఎస్ఎన్ఎస్ సెస్, కేంద్ర ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా ఈ ఉత్పత్తుల విక్రయిస్తున్నట్లు గుర్తించారు.


తెలంగాణ ప్రభుత్వం

ఫారం-(6)

### ప్రాథమిక ప్రకటన

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా

No.G2/1075/2026 తేది: 31.07.2026

Gaz. No. 141/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

(భూసేకరణ, పునరావాసం మరియు పునర్నివాసీకరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013లోని సెక్షన్ 11 మరియు సెక్షన్ 10-ఎ ప్రకారం మినహాయింపు పొందిన ప్రాజెక్టులకు)

(తెలంగాణ RFCTLARR నియమాలు, 2014-రూల్ 6(12) ప్రకారం)

తెలంగాణ ప్రభుతము అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉమామహేశ్వర రిజర్వాయర్ ప్రజా ప్రయోజన ప్రాజెక్టు (పబ్లిక్ పర్పస్) అమలుకై నాగర్‌కర్నూల్ జిల్లా, బల్మూర్ మండలము, అనంతవరం గ్రామ పరిధిలోని మొత్తం విస్తీర్ణం 72.20 గుంటలు భూమిని భూసేకరణ చేయుటకు ఉద్దేశించినది.

భూసేకరణ, పునరావాసం మరియు పునర్నివాసీకరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013 (RFCTLARR Act, 2013) G.O.Ms.No.42, నీటిపారుదల శాఖ, తేది: 11.11.2025 ద్వారా ఈ ప్రాజెక్టును చాప్టర్-II (Social Impact Assessment) మరియు చాప్టర్-III (Food Security) నిబంధనల నుండి మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినది.

పై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మరియు RFCTLARR Act, 2013లోని సెక్షన్ 11(1) ప్రకారం, జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ జిల్లా తన ప్రొసీడింగ్స్ నెం........ తేది: ....... ద్వారా భూసేకరణ ప్రక్రియను ప్రారంభించుటకు ఆదేశించినారు.

అదే విధంగా, సెక్షన్ 43(1) ప్రకారము అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గారిని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగాను మరియు, తెలంగాణ ప్రభుత్వము G.O.Ms.No.42, ప్రకారము ప్రత్యేక ఉప కలెక్టర్ (ఎస్‌డిసి) గారిని భూసేకరణ అధికారిగా నియమించడమైనది. కావున, క్రింద షెడ్యూలులో పేర్కొన్న భూమిని పై ప్రజా ప్రయోజన ప్రాజెక్టు కొరకు భూసేకరణ చేయుటకు ఈ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది.

#### షెడ్యూల్

గ్రామము : అనంతవరం | మండలం : బల్మూర్ | జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట /ఆరుతడి /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 32 | పట్టా | మెట్ట | 9.17 | పుట్ల లింగయ్య తండ్రి: నారాయ్య (1.18)<br>పుట్ల నారాయణ తండ్రి సూరయ్య (1.18)<br>పుట్ల వెంకయ్య తండ్రి నారాయ్య (0.09)<br>తలకంటి నారాయణరెడ్డి తండ్రి చిర్రిరెడ్డి (1.18)<br>వెంకటరెడ్డి తండ్రి చిన్న నారాయణ రెడ్డి (0.39)<br>జగత్పల్లి సీతారాంరెడ్డి తండ్రి చిన్న నారాయణ రెడ్డి (0.38)<br>జె. జైపాల్ రెడ్డి తండ్రి జె. పర్వత్ రెడ్డి (0.29)<br>చింతల ధనలక్ష్మి భర్త రాజేందర్ రెడ్డి (1.18)<br>జగత్పల్లి పర్వత్ రెడ్డి తండ్రి జె.చిన్న నారాయణరెడ్డి (0.10) | 31 | 53 | VB | 33 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 33 | పట్టా | మెట్ట | 5.16 | బాలయ్య తండ్రి: వాములయ్య (1.28)<br>దాదిమల్ల అర్జున్ తండ్రి కృష్ణయ్య (0.34)<br>దాదిమల్ల కర్రయ్య తండ్రి కృష్ణయ్య (0.34)<br>దాదిమల్ల వాసుదేవ్ తండ్రి పెద్ద రాములు (2.00) | 31 | 53 | 32 | 27 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 26 | పట్టా | మెట్ట | 9.24 | సాయిని బాలనర్సమ్మ భర్త ఐమయ్య (0.15)<br>పి.పెద్ద ఈదన్న తండ్రి వెంకటయ్య (1.17)<br>ఎలికంటి అలివేలమ్మ భర్త తిరుపతయ్య (0.17)<br>పగిదాల బొందయ్య తండ్రి వెన్నయ్య (0.09)<br>బాలస్వామి తండ్రి చిన్న ఈదన్న (0.06)<br>పగిదాల బాలయ్య తండ్రి వెంకటయ్య (0.15)<br>పగిదాల భూపతి తండ్రి తిరుమలయ్య (1.07)<br>కొర్వపల్లి శంకర్ తండ్రి బాలయ్య (0.30)<br>కొర్వపల్లి రాములు తండ్రి బాలయ్య (0.25)<br>కొర్వపల్లి లక్ష్మయ్య తండ్రి బాలయ్య (0.27)<br>కొర్వపల్లి శ్రీనివాసులు తండ్రి బాలయ్య (0.30)<br>పగిదాల శ్రీశైలం తండ్రి పి. బాలస్వామి (0.27)<br>పగిదాల బాల్ చంద్రయ్య తండ్రి రాములు (0.11)<br>పగిదాల బాలస్వామి తండ్రి పగిదాల రాములు (0.01)<br>పెద్ద బుద్ధి శారద భర్త పెద్ద బుద్ధి దేవేందర్ (0.16)<br>పగిదాల శ్రీను తండ్రి ఈదన్న (0.05)<br>పగిదాల రామస్వామి తండ్రి ఈదన్న (0.26)<br>దాదిమల్లి సైదమ్మ భర్త మొగిలాల్ (0.20) | 27 | 34 | 33 | 64 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 25 | పట్టా | మెట్ట | 0.26 | మిట్టకడుపుల కృష్ణయ్య తండ్రి యం.చిన్న రాములు (0.07)<br>మిట్టకడుపుల చిరంజీవి తండ్రి యం.చిన్న రాములు (0.07)<br>యం.రాములు తండ్రి చిన్న బక్కయ్య (0.02)<br>గంట అంజలి భర్త గంట ఆంజనేయులు (0.10) | 24 | 25 | 27 | 64 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 64 | పట్టా | మెట్ట | 2.38 | పెద్దబుద్ధుల నరసింహ్మా తండ్రి పి.బాలస్వామి (0.06)<br>గుంటి అంజమ్మ భర్త గుంటి బాలీశ్వర్ (0.06)<br>గుంటి వెంకటేష్ తండ్రి కిష్టయ్య (0.12)<br>గంట అంజలి భర్త జి. ఆంజనేయులు (0.04)<br>యల్లయ్య తండ్రి పెద్ద వీరయ్య (0.06)<br>యం. లింగయ్య తండ్రి చిన్న బక్కయ్య (0.06)<br>యం. పెంటయ్య తండ్రి పెద్ద నర్సింహ్మా (0.06)<br>మిట్టకడుపుల వెంకటయ్య తండ్రి జంగయ్య (0.06)<br>మిట్టకడుపుల రాజు తండ్రి జంగయ్య (0.06)<br>రాములు తండ్రి పెద్ద బక్కయ్య (0.06)<br>నర్సింహ్మా తండ్రి జంగయ్య (0.06)<br>యం. సుగుణమ్మ భర్త యంల్లయ్య (0.06)<br>మిట్టకడుపుల బాల్ రాజు తండ్రి వీరయ్య (0.05)<br>మిట్టకడుపుల వెంకటయ్య తండ్రి వీరయ్య (0.05)<br>యం. రాములు తండ్రి చిన్న బక్కయ్య (0.05)<br>మిట్టకడుపుల బక్కయ్య తండ్రి వీరయ్య (0.05)<br>మిట్టకడుపుల పవన్ కుమార్ తండ్రి యం.ఎల్లయ్య (0.05)<br>మిట్టకడుపుల శ్రీను తండ్రి యం.చిన్న రాములు (0.05)<br>మిట్టకడుపుల కృష్ణయ్య తండ్రి యం.చిన్న రాములు (0.06)<br>మిట్టకడుపుల చిరంజీవి తండ్రి యం.చిన్నరాములు (0.06) | 25 | 35 | 26 | 63 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 63 | ప్రభుత్వ | మెట్ట | 0.16 | ప్రభుత్వ | 64 | 62 | 64 | 65 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 65 | పట్టా | మెట్ట | 0.39 | చీర్ల రాములు తండ్రి చీర్ల రాజాలు (0.23)<br>వేముల సురేష్ తండ్రి వి. తిరుపతయ్య (0.16) | Road | 67 | 63 | 66 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 67 | పట్టా | మెట్ట | 0.22 | మల్లేకేడి రామోజీ తండ్రి జహంగీర్ (0.11)<br>మల్లేకేడి మంజుల భర్త యం. రామోజీ (0.11) | 65 | 62 | 63 | 66 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 62 | పట్టా | మెట్ట | 9.26 | మిట్టకడుపుల నిరంజన్ తండ్రి ఈదన్న (0.29)<br>రామమ్మ భర్త జానయ్య (3.02)<br>పెద్దబూరి తిరుపతమ్మ భర్త కృష్ణయ్య (0.02)<br>మిట్టకడుపుల బాలస్వామి తండ్రి మల్లన్న (1.03)<br>గంట కృష్ణయ్య తండ్రి అంజన్న (0.02)<br>పెద్దబూరి కాశన్న తండ్రి ఉశన్న (0.30)<br>మిట్టకడుపుల శ్రీనివాసులు తండ్రి ఈదన్న (0.36)<br>మిట్టకడుపుల మల్లన్న తండ్రి ఎర్ర న్యామయ్య (0.38)<br>మండల తిరుపతయ్య తండ్రి యం. లింగయ్య (0.16)<br>మిట్టకడుపుల ముత్యాలు తండ్రి యం.సాయిలు (0.28)<br>మిట్టకడుపుల ఆర్యమన్ తండ్రి యం.సాయిలు (1.00) | 63 | 61 | 35 | 68 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 61 | పట్టా | మెట్ట | 8.29 | మిట్టకడుపుల పరమేశరాములు తండ్రి చిన్నబుర్రయ్య (0.11)<br>మిట్టకడుపుల ఎల్లయ్య తండ్రి చిన్న బుర్రయ్య (0.17)<br>మిట్టకడుపుల బాలయ్య తండ్రి పెద్ద మల్లయ్య (0.13)<br>పెద్ద కాశన్న తండ్రి చిన్న రుద్రయ్య (0.14)<br>మిట్టకడుపుల లక్ష్మమ్మ భర్త లచ్చయ్య (0.20)<br>మిట్టకడుపుల నవారయ్య తండ్రి మల్లన్న (0.33)<br>మిట్టకడుపుల పోశన్న తండ్రి భీష్మన్న (0.01)<br>మిట్టకడుపుల రాములు తండ్రి పెద్ద బిచ్చన్న (1.03)<br>మిట్టకడుపుల రామమ్మ భర్త సాయిలు (0.12)<br>మేదిపురి రాములు తండ్రి ఉసేన్ (1.07)<br>మిట్టకడుపుల బాలమల్లయ్య తండ్రి లక్ష్మయ్య (0.11)<br>మిట్టకడుపుల ఎల్లస్వామి తండ్రి లక్ష్మయ్య (0.17)<br>యం. లక్ష్మయ్య తండ్రి లక్ష్మయ్య (0.06)<br>అర్కొండి వెంకటయ్య తండ్రి ఎ. చంద్రయ్య (0.20)<br>సంజీవ ఎలిమినేటి తండ్రి నారాయణ (0.20)<br>శేరీకల శంకర్ తండ్రి రాములు (1.00)<br>కె.సుసన్న భర్త వెంకటేష్ (0.24) | 62 | 79 | 60 | 71 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 79 | పట్టా | మెట్ట | 3.24 | మిట్టకడుపుల వెంకటయ్య తండ్రి చిన్న నరసింహ్మా (0.28)<br>మిట్టకడుపుల మధు తండ్రి తిరుపతయ్య (0.28)<br>మిట్టకడుపుల లక్ష్మయ్య తండ్రి చిన్న నరసింహ్మా (0.28)<br>మిట్టకడుపుల ఎల్లయ్య తండ్రి పెద్ద నరసింహ్మా (1.07)<br>మిట్టకడుపుల మాసన్న తండ్రి పెద్ద నరసింహ్మా (0.13) | 61 | 80/3 | 58 | 78 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 58 | పట్టా | మెట్ట | 12.07 | పెద్దబూరి తిరుపతమ్మ భర్త కృష్ణయ్య (1.10)<br>పెద్దబూరి రమేష్ తండ్రి పెద్దబూరి ఉశన్న<br>పెద్దబూరి రాజేందర్ తండ్రి కృష్ణయ్య (1.14)<br>వేముల హేమచంద్ర తండ్రి శంకరయ్య (1.25)<br>పెద్దబూరి కాశన్న తండ్రి ఉశన్న (1.34)<br>కె. ఆనంద్ కుమార్ తండ్రి లేట్ కె. బస్సిలాల్ (2.01)<br>పెద్దబూరి రాములు తండ్రి పి. నారాయణ (0.09)<br>పెద్దబూరి లక్ష్మిదేవమ్మ భర్త పి. లక్ష్మయ్య (1.08)<br>మేకల వర్ణలాలు తండ్రి యం. కాశన్న (0.28)<br>పెద్దబూరి సైదులు తండ్రి లేట్ పెద్దబూరి బక్కయ్య(0.37)<br>పెద్దబూరి లక్ష్మయ్య తండ్రి లేట్ పెద్దబూరి బక్కయ్య(0.37) | 59 | 57 | 56 | 79 | లేవు | లేవు | లేవు | లేవు |
| 13 | 56 | పట్టా | మెట్ట | 8.14 | తలకంటి రఘుపతిరెడ్డి తండ్రి చిర్రిరెడ్డి (0.23)<br>ఆకిపే లక్ష్మమ్మ భర్త లక్ష్మయ్య (0.04)<br>మండల బాలయ్య తండ్రి రాములు (1.10)<br>గంట కృష్ణయ్య తండ్రి అయ్యన్న (2.10)<br>గంట బక్కమ్మ భర్త కృష్ణయ్య (2.00)<br>పెద్దబూరి కృష్ణయ్య తండ్రి నర్సయ్య (1.00)<br>గట్టు బాలు తండ్రి జి.నరసింహ్మా (0.20)<br>గట్టు శివయ్య తండ్రి జి.నరసింహ్మా (0.20)<br>పెద్దబూరి శారద భర్త పెద్దబూరి దేవేందర్ (0.07) | 55 | VB | VB | 58 | లేవు | లేవు | లేవు | లేవు |
| 14 | 57 | పట్టా | మెట్ట | 0.02 | పెద్దబూరి రాజేందర్ తండ్రి కృష్ణయ్య (0.02) | 58 | 62 | 56 | 80/4 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 72.20 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-I, నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సెక్షన్ 26(3) ననుసరించి నిర్దేశిత నష్టపరిహారము సంబంధిత భూ నిర్వాసితులు మరియు అధికారుల సంప్రదింపుల అనంతరం నిర్ణయం తీసుకోవడం జరిగినది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-I, నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును, లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్-I, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No.42, తేది: 11.11.2025 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్

సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO:747/LA/PP/Advt/Pub/2026-27

# సెప్టెంబర్ 2న చలో ఎస్టీ కమిషనరేట్

- లంబాడి ఐక్యవేదిక పిలుపు
- జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్



**నేరడిగొండ, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** ఆదివాసీ లంబాడీలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో అధికారులు విధిస్తున్న నిబంధనలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 2న చలో ఎస్టీ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఆదివాసీ లంబాడీలను విదేశీ పౌరులుగా చూస్తూ అధికారులు సవాలక్ష నిబంధనలు విధించడం తీవ్ర అన్యాయమన్నారు. ప్రతి సంవత్సరం కొత్త నిబంధనలు తీసుకొస్తూ లంబాడీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కుల ధ్రువీకరణ పత్రాల కోసం ఆదిలాబాద్ జిల్లాలోనే లంబాడీలను 1954-55 నాటి కాసరపాని రికార్డులు లేదా అప్పటి ఇతర దస్తావేజులు సమర్పించాలని కోరడం సరికాదన్నారు. ఇతర ప్రాంతాల్లో లేని నిబంధనలను ఇక్కడ అమలు చేస్తూ తమ జాతిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.గత కొన్ని రోజులుగా లంబాడీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని చలో కమిషనరేట్ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. జిల్లా, మండల కేంద్రాలతో పాటు ప్రతి బంజారా తండా నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బంజారా జాతి ఐక్యతను చాటాలని ఆయన కోరారు.

# నేత్రదానంతో జీవితాల్లో వెలుగులు నింపాలి

- అన్ని వర్గాల ప్రజలు నేత్రదానానికి ముందుకు రావాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్
- ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు



**మంచిర్యాల, 25, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** నేత్రదానం ద్వారా చూపు కోల్పోయిన వారికి తిరిగి వెలుగును ప్రసాదించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లైన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పించే కరపత్రాలను విడుదల చేసి, నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నేత్రదానం, దాని ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ అధికారి ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కార్యక్రమాల్లో భాగంగా లైన్స్ క్లబ్‌లు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు, మున్సిపల్ పరిధిలోని ఉద్యోగులు, సిబ్బంది, గ్రామాల్లో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, వైద్యాధికారుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకూ నేత్రదాన ఆవశ్యకతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు . దేశంలో లక్షలాది మంది వివిధ కారణాల వల్ల కంటి చూపును కోల్పోతున్నారని, ముఖ్యంగా కార్నియా దెబ్బతినడం వల్ల కంటిలోని నల్లపాప తెల్లగా మారి చూపు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని డీఎంహెచ్ఓ వివరించారు. కంటికి గాయాలు కావడం, పోషకాహార లోపం, వంశపారంపర్య కారణాలు, రసాయనాల ప్రభావం తదితర కారణాల వల్ల కార్నియాకు నష్టం వాటిల్లి చూపు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇలాంటి వారికి నేత్రదానం ద్వారా కార్నియాను అందించి చూపును ప్రసాదించవచ్చన్నారు. నేత్రదానం అన్ని మతాలు, వర్గాలకు చెందిన వారు చేయవచ్చని, స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావచ్చని డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. తాము నేత్రదానం చేస్తామని ప్రకటించినా, ప్రకటించకపోయినా కుటుంబ సభ్యుల సమ్మతితో మరణానంతరం నేత్రదానం చేయవచ్చని చెప్పారు.

ప్రజలు నేత్రదానంపై అవగాహన పెంచుకుని, తమ ఇరుగుపొరుగు వారికి, తోటి పౌరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. నేత్రదానం ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపే అవకాశం లభిస్తుందన్నారు. లైన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నేత్రదానంపై అవగాహన కల్పించడం, అవసరమైన వారికి కంటి వైద్య సేవలు, శస్త్రచికిత్సలు అందించడంలో ముందుండడాన్ని డీఎంహెచ్ఓ అభినందించారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సంస్థలు నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లా మాస్ మీడియా బృందం ద్వారా కూడా విస్తృత ప్రచారం నిర్వహించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు.

మాస్ మీడియా అధికారులు బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, రషీద్ తదితరుల ఆధ్వర్యంలో, జిల్లా కంటి అధికారి శ్రీ శంకర్ సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్/సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా కంటి అధికారి శంకర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, రషీద్, నర్సింగ్ అధికారులు, సీహెచ్ఓలు పుట్ట సత్తయ్య, నాందేవ్, లైన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షుడు, కార్యదర్శి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# వన మహోత్సవం కార్యక్రమం పర్యావరణ సంరక్షణకు దోహదం చేస్తుంది

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25, (ప్రజాజ్యోతి) :** మంగళవారం సారంగాపూర్ మండలంలోని ఆడెల్లి పోచమ్మ హరితవనంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా భారీ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు. మనమంతా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, నాటిన మొక్కలను సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల పచ్చదనం పెంపొందించడమే కాకుండా, ప్రకృతితో బంధాన్ని పెంచుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. మొక్కలు నాటడానికి కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ఒక యజ్ఞంలా చేపట్టి భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలన్నారు.

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి : జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. మనం నాటిన మొక్కలు తరతరాలకు ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. విరివిగా మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని కూడా తగ్గించిన వారమవుతామని తెలిపారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ ఉంటుందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కంకణ బదులు కావాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలని చెప్పారు.

**అటవీ విస్తీర్ణ లక్ష్యం పెంచేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందివ్వాలి చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ :** అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సిసిఎఫ్ బాసర సర్కిల్ అపర్ణ తెలిపారు. భౌగోళికంగా అటవీ ప్రాంతం 33 శాతం ఉండాలని, అప్పుడే పర్యావరణ సమతుల్యత ఉంటుందని అన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని రక్షించాలని కోరారు. పిల్లల పుట్టినరోజులు, వివాహ దినోత్సవాలు, తదితర శుభకార్యాల సందర్భంగా అతిధులకు మొక్కలు బహుమతులుగా ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇప్పటికే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందని తెలిపారు.

సింగిల్ యూసేజి ప్లాస్టిక్ ను వాడకుండా ఉండి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని వివరించారు. కళాజాత బృందాలు పర్యావరణ పరిరక్షణ, చెట్లు పెంచడం వల్ల కలిగే లాభాలను సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా వివరించారు. అనంతరం అధికారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు కలిసి భారీగా మొక్కలను నాటారు. ఈ వనమహోత్సవం కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఎస్పీ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, సర్పంచ్ లు కూనేరు భూమన్న, దండు సాయన్న, స్థానిక ప్రజలు, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాగ్ధారి బీట్‌లో ఘనంగా 'వన మహోత్సవం'

- మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్
- విద్యార్థులు, అధికారుల భాగస్వామ్యంతో పచ్చదనం పెంపునకు పిలుపు





**నేరడిగొండ, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు మొక్కల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నేరడిగొండ రేంజ్‌లోని వాగ్ధారి బీట్ (బోథ్ ఎక్స్ రోడ్) పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.

**ముఖ్య అతిథుల చేతుల మీదుగా మొక్కల నాటడం :** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా, జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ హాజరై స్వయంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించడం పౌరుల బాధ్యత అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**అటవీ శాఖ ఉన్నతాధికారుల హాజరు :** ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎఫ్‌డీఓ శ్రీమతి చిన్న భూషారెడ్డి (ఐఎఫ్ఎస్), ఇచ్చోడ ఎఫ్‌డీఓ శ్రీ ప్రథమేష్ కేశవ్ తిజారే ( ఐఎఫ్ఎస్), నేరడిగొండ ఎఫ్ఆర్ఓ రాథోడ్ సవితలతో పాటు బోథ్, ఉట్నూరు, ఇచ్చోడ రేంజ్‌ల ఎఫ్ఆర్ఓలు పాల్గొని మొక్కలు నాటారు.

**విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం :** లఖంపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో విశేషంగా పాల్గొని పచ్చదనంపై తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. అటవీ శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా "మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం -- పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం" అనే పిలుపుతో ఈ వన మహోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# 22-ఏ నిషేధిత జాబితాతో పేద ప్రజలకు ఇబ్బందులు

- దివాకర్‌రావు పట్టాలిస్తే.. ప్రేమ్‌సాగర్‌రావు నిషేధిత జాబితాలో చేర్చారు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ ఆరోపణ






**మంచిర్యాల, 25, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నియోజకవర్గంలో 22-ఏ నిషేధిత జాబితా పేరుతో పేద ప్రజల ఇళ్లు, భూములను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ ఆరోపించారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 22-ఏ సెక్షన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, అయితే మంచిర్యాల నియోజకవర్గంలో ఈ నిబంధనను ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా కాంగ్రెస్ నాయకుల స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారని విజిత్‌కుమార్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న సుమారు 3 వేల మందికి ప్రభుత్వం ద్వారా పట్టాలు, రిజిస్ట్రేషన్లు చేయించారని తెలిపారు. అయితే దివాకర్‌రావు హయాంలో పట్టాలు పొందిన ఇళ్లు, భూములను ప్రస్తుతం 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దుర్మార్గమని అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 10,332 ఇళ్లను 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చినట్లు విజిత్‌కుమార్ పేర్కొన్నారు. ఇందులో మంచిర్యాలలో 2,222, గర్మిళ్లలో 1,963, నస్పూర్‌లో 3,138, తాళ్లపల్లిలో 803, సింగపూర్‌లో 2,206 ఇళ్లు ఉన్నాయని తెలిపారు. నిషేధిత జాబితాలో ఆస్తులు, భూములను చేర్చడం వల్ల వాటిని విక్రయించడం, కొనుగోలు చేయడం, వాటిపై రుణాలు పొందడం వంటి అవకాశాలు లేకుండా పోతాయని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేసి వారి నుంచి డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతోనే ఈ విధంగా చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపై ఆరోపణలు చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలో 1908 చట్టం కంటే ఎమ్మెల్యే చెప్పినట్టుగా పనిచేస్తున్న అధికారుల కారణంగా 'ప్రేమ్‌సాగర్ చట్టం' అమలవుతున్నట్లుగా పరిస్థితి కనిపిస్తోందని విజిత్‌కుమార్ విమర్శించారు. ఎమ్మెల్యే కార్యాలయం నుంచి వచ్చిన జాబితా ఆధారంగానే కొందరి పేర్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లు ఆరోపించారు.

తప్పుగా 22-ఏ జాబితాలో చేర్చిన అమాయకుల పేర్లను వెంటనే తొలగించి, తప్పులను సరిచేయాలని జిల్లా కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను విజిత్‌కుమార్ కోరారు. అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఇష్టానుసారంగా ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో చేరిస్తే బాధ్యులైన అధికారులు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 22-ఏ నిషేధిత జాబితా గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన లేదని, ఈ అంశంపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి, ఎమ్మెల్యే ఆగడాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే చేస్తున్న అరాచక పాలనకు ప్రజలు ఎదురు తిరగాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత జాబితాలో తప్పుగా చేర్చిన పేర్లను తొలగించి, ప్రజలకు న్యాయం చేస్తామని విజిత్‌కుమార్ హామీ ఇచ్చారు. ప్రజలను కాపాడుకోవడమే ప్రతిపక్షంగా తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు .ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మహా ప్రస్థానం

# దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

- ప్రభుత్వ ఆస్తితో నిర్వహిస్తున్న కేంద్రంలో విరాళాల సేకరణపై సమగ్ర దర్యాప్తు చేయాలి
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



**మంచిర్యాల, 25, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల: కేంద్ర, మున్సిపల్ నిధులతో నిర్మించిన మంచిర్యాల మహా ప్రస్థానం కార్యకలాపాలను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, దాని నిర్వహణ పేరుతో ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేసి వివిధ సంఘాలు, దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన మహా ప్రస్థానం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాల్సి ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సొసైటీ ద్వారా కార్యకలాపాలు నిర్వహించడం, విరాళాలు సేకరించడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మహా ప్రస్థానంలో అధికార పార్టీకి చెందిన వారిని ఉద్యోగులుగా నియమించి వారికి చెల్లిస్తున్న వేతనాలు, నియామక విధానం తదితర అంశాలను కూడా పరిశీలించాలని కోరారు. ఈ మేరకు రఘునాథ్ వెరబెల్లి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టీ.కే. శ్రీదేవిని కలిసి మెమోరాండం సమర్పించారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రజా సౌకర్యాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకోవాలని, మహా ప్రస్థానం నిర్వహణకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, విరాళాల సేకరణ, సిబ్బంది నియామకాలు, వేతనాల చెల్లింపులపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

# ప్రమాదం జరుగుతే కాని పట్టించుకోర...

- వార్డు నంబర్-6. బృందావన కాలనీలో రోడ్డుపై గుంతలు..
- అధ్వానంగా మారిన రోడ్డు...



**అదిలాబాద్ టౌన్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ పట్టణం వార్డ్ నంబర్. 6 బృందావన కాలనీలో రోడ్లపై గుంతలు పడి వర్షపు నీరు చేరి గుంతలు నీటితో నిండాయి. నిత్యం కాలనీ నుండి బడి పిల్లలు, మోటార్ సైకిల్ ద్విచక్ర వాహనాలు, పాఠశాల బస్సులు , ట్రాక్టర్లు , కాలనీ వాసులు వెళ్లాలంటే రోడ్డు పై గుంతలు పడటంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. గుంతలు కనిపించక మోటార్ సైకిల్ బోల్తా పడిన సందర్భాలు ఉన్నాయి. వర్షాకాలం నుండి రోడ్డు చాలా అధ్వానంగా మారింది. సుమారు రెండు నెలల నుంచి కాలనీవాసులు రోడ్డు సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఏ ఒక్క అధికారి, బల్దియ సిబ్బంది కాలానికి వచ్చి సమస్యను పరిష్కరించిందే లేదు... ఎన్నికలు ఉన్నప్పుడే నాయకులు కాలానికి వస్తారా.. తర్వాత గెలిచక కాలనీకి రారా. సమస్యలను పట్టించుకోరా అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... సమస్య ఉన్నప్పుడు కాలనీవాసులు బల్దియా సిబ్బందికి, స్థానిక నాయకులకు ఫోన్ చేస్తే కనీసం ఫోను తీయని పరిస్థితి వెలుబడింది.. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీలో రోడ్డుపై గుంటలను తొలగించి రోడ్డును బాగా చేయాలని అన్నారు.

# గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్





**నేరడిగొండ, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామానికి చెందిన వొర్స రాజు యాదవ్ నూతన గృహప్రవేశ మహోత్సవం మంగళవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వొర్స రాజు యాదవ్, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

గృహప్రవేశ వేడుకలో భాగంగా వేద పండితులు పెండల్‌వాడ గంగాధరయ్య ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం, హోమ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, కార్యక్రమానికి హాజరైన భక్తులు, అతిథులను ఈ ఆధ్యాత్మిక వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల బీజేపీ అధ్యక్షుడు ఆకుల రాజశేఖర్, బండారి విద్యాసాగర్, వి. భూమన్న, ఆర్ల గంగయ్య, పర్ల వంశీ,వి. రాఘవీర్, శంకర్ తదితరులు , గ్రామ ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజు యాదవ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మహాధర్నాకు ఉద్యోగుల సమరభేరి

సమస్యల పరిష్కారం కోసం
27న నస్పూర్‌లో భారీ ఆందోళన





**మంచిర్యాల, 25, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 27న నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు ఉద్యోగులు భారీగా తరలిరానున్నారు. సుమారు 3,000 మంది ఉద్యోగులు పాల్గొనేలా సంఘాల నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మంగళవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వైద్య, పోలీస్ శాఖల కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించారు. మహాధర్నాలో ప్రతి ఉద్యోగి పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. వేతన సవరణ సంఘం అమలు, ఆరు కరువు భత్యాల చెల్లింపు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడం, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 17 శాతం ఇంటి అద్దె భత్యం అమలు, పెండింగ్ ఆర్థిక ప్రయోజనాల విడుదల తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరుతున్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని గడియారం శ్రీహరి అన్నారు. ఈ సన్నాహక సమావేశాల్లో జిల్లా సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి, కో-చైర్మన్ పొన్న మల్లయ్య, డిప్యూటీ చైర్మన్ బొడ్డు శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ నాగుల గోపాల్, ఫైనాన్షియల్ సెక్రటరీ సతీష్ కుమార్‌తో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటుకుందాం

- ప్రాణవాయుని పెంపొందించుకుందా

-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): గ్రామాల్లోని విద్యార్థులు, యువత, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయులం



దరూ తమ వంతు బాధ్యతగా రెండు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణ పేట జిల్లా మఖ్తల్ మండలంలోని సంగంబండ అంగన్ వాడీ కేంద్రం వద్ద ఆయన మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలను నాటి నీళ్లు పోశారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మొక్కలు నాటిన అనంతరం వాటికి నీళ్లను పోసేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రంలోని చిన్నారుల ప్రగతితో పాటు వారికి అందుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత, అంగన్ వాడీ టీచర్ లక్ష్మి , నాయకులు బాలచంద్రా రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు: ఎస్ఐ రాజు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ రాజు తెలిపారు. ఈరోజు మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మఖ్తల్ పోలీసులు నరేష్,శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల



వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 112 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పచ్చదనం కోసం విద్యుత్ శాఖ.. మార్కెట్ కమిటీ అడుగులు

వన మహోత్సవంలో భాగంగా కార్యాలయాల ఆవరణల్లో మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశంతో జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపడుతున్నారు.మహబూబ్‌నగర్‌లోని ఎస్ఈ టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ భీమా నాయక్ మొక్కలు నాటారు. అనంతరం మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణకు తీసుకోవా



ల్సిన చర్యలపై సిబ్బందితో చర్చించారు. కార్యక్రమంలో డీఈ చంద్ర మౌళితో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కూడా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అనితా మధుసూదన్ రెడ్డి మొక్కలు నాటగా, మార్కెటింగ్ అధికారి బాలమణి, పౌరసరఫరాల శాఖ డీఎం రవి నాయక్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా వాటిని సంరక్షించి పెంచినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. కార్యాలయాల ఆవరణలను పచ్చదనంతో తీర్చిదిద్దడంతో పాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. “మొక్క నాటడం ఆరంభం.. సంరక్షణే అసలైన బాధ్యత” అనే సందేశంతో వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# సురవరం ఆశయాలను కొనసాగిద్దాం

- సురవరం ప్రతాప్‌రెడ్డికి బీఆర్ఎస్ నేతల నివాళి

వనపర్తి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి): వనపర్తి తొలి ఎమ్మెల్యే, తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని సురవరం ప్రతాప్‌రెడ్డి పార్కులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణ వైతాళికుడిగా, ప్రముఖ సాహితీవేత్తగా, స్వాతంత్ర్య సమర



యోధుడిగా విశిష్ట సేవలందించారని కొనియాడారు. ‘గోల్కొండ’ దినపత్రికను స్థాపించి జర్నలిజం రంగానికి విశేష సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని పేర్కొన్నారు. తెలంగాణ సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్‌గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, కురుమూర్తి యాదవ్, ఏర్వ అరుణ శ్రీనివాసులు, చంద్రశేఖర్ నాయక్, గులాం ఖాదర్‌ఖాన్, జోహెబ్ హుస్సేన్, షేక్ జహంగీర్, నీలస్వామి, బొబ్బిలి ప్రేమ్‌కుమార్, వెంకట్ సాగర్, మంద రాము, చిట్యాల రాము, అరీఫ్, పాషా, వెంకటేష్ యాదవ్, ఏంట్ల శ్రీను, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణా బాధ్యతే కీలకం

- వన మహోత్సవ లక్ష్యాలపై కలెక్టర్ దిశానిర్దేశం

- ఎల్‌నినో ప్రభావంతో నీటి సంరక్షణకు ప్రాధాన్యం

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి): మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలోని అటవీ శాఖ పరిధిలోని ప్రకృతి వనాన్ని కలెక్టర్ సందర్శించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జిల్లాకు నిర్దేశించిన 17 లక్షల మొక్కల వన మహోత్సవ లక్ష్యాన్ని అధికారులు, సిబ్బంది సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, నాటిన మొక్కలకు నీరు అందిస్తూ వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు వాతావరణ సమతుల్యత, భూగర్భ జలాల పరిరక్షణ, కాలుష్య నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాలో మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని సూచించారు. నీటి కుంటలతో భూగర్భ జలాల పెంపు నాచహళ్లి గ్రామంలో రైతు విజయ్ వ్యవసాయ భూమిలో వి.బి.జి. రామ్‌జీ కింద నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ పరిశీలించారు. నీటి కుంట నిర్మాణం, దాని ప్రయోజనాలు, నిర్మాణానికి సంబంధించిన వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకోవడం ద్వారా నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాల రీచార్జ్‌కు ఫామ్ పాండ్లు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీరు వృథాగా వెళ్లకుండా వ్యవసాయ భూముల్లోనే నిల్వ చేసుకునేందుకు రైతులు ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతపై ప్రభావం ఉండే పరిస్థితుల్లో నీటి సంరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఫామ్ పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాలను రీచార్జ్ చేసుకోవచ్చని, తద్వారా పంటలకు నీటి లభ్యతను మెరుగుపరచుకోవచ్చని వివరించారు. రైతు పొలంలోనూ కలెక్టర్ మొక్కను నాటి, రైతులు తమ పొలాల వద్ద విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. నీటి సంరక్షణ, మొక్కల పెంపకాన్ని సమన్వయంతో చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యవసాయానికి కూడా ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో, సవాయిగూడెం సర్పంచ్ యామిని, నాచహళ్లి సర్పంచ్ అబ్దుల్లా, అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీలో నిర్లక్ష్యం వద్దు

- నిర్దేశిత గడువులో ప్రక్రియ పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ వినోద్‌కుమార్

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి): జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో తేడాలు ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసుల పంపిణీ, క్లియరెన్స్ ప్రక్రియలో బీఎల్ఓలు ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు నిర్వహించిన ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, క్లియరెన్స్ ప్రక్రియ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఓటర్ల జాబితా పారదర్శకత, నాణ్యత సాధించడంలో బీఎల్ఓల పాత్ర కీలకమన్నారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నోటీసులు సకాలంలో అందించాలి జారీ చేసిన ఎస్ఐఆర్ నోటీసులను సంబంధిత ఓటర్లకు సకాలంలో అందజేయాలని ఆదేశించారు. నోటీసులు అందించిన అనంతరం అవసరమైన వివరాలను సక్రమంగా సేకరించి, సంబంధిత రికార్డుల్లో నమోదు



చేయాలన్నారు. ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాలను నిబంధనల ప్రకారం వేగంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా అన్ని కేసులను క్లియర్ చేయాలని ఆదేశించారు. ఓటర్లకు అవగాహన కల్పించాలి క్షేత్రస్థాయిలో ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ, నోటీసులు, తదుపరి చర్యలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని వినోద్‌కుమార్ సూచించారు. ఓటర్లకు అవసరమైన సహకారం అందిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. నిర్దేశిత గడువు ముగిసేలోగా నోటీసుల పంపిణీ, పరిశీలన, పరిష్కార ప్రక్రియను పూర్తి చేసి సంబంధిత నివేదికలను అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. బీఎల్ఓ సూపర్‌వైజర్లు తమ పరిధిలోని బీఎల్ఓల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పుర అధికారులు, రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

-వర్షా ప్రభావాన్ని పెంపొందించేది వృక్షం

-జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజేందర్ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): “ ఈ ఏడాది ఎల్ లినో ప్రభావం వల్ల వర్షాలు లేక కరువు ఏర్పడిందో రాబోయే రోజుల్లో చెట్లు లేక పర్యావరణం కాలుష్యమై వర్షాలు కురవక విపరీతమైన కరువు ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఒక బాధ్యతగా మొక్కలు నాటాలని నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజేందర్ గౌడ్,ఎంపీడీవో రమేష్ వివిధ రకాల మొక్కలను నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చెట్లే మన భవిష్యత్తు అనే నినాదంతో గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా పర్యావరణంలో మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం పేరిట రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని కావున ప్రతి ఒక్కరు కూడా మీ ఇంటి ఆవరణలో కానీ పొలాల వద్ద గాని మరి ముఖ్యంగా పాఠశాలల వద్ద విద్యార్థులు ప్రతి ఒక్కరు తప్పకుండా ఒక బాధ్యత రైతంగా మొక్కలను నాటాలని సర్పంచ్ రాజేందర్ సంరక్షించి వృక్షాలుగా మారే వరకు నీరు పోసి కాపాడుకున్నప్పుడే స్వచ్ఛమైన గాలి, వర్షాలు,ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తాయన్నారు. ఏడాది సరైన వర్షాలు లేక ఏర్పడిన కరువుతో రైతులు పడుతున్న ఇబ్బందులు రాబోయే రోజుల్లో వాతావరణ కాలుష్యంతో వర్షాలు కురువకపోవడం వల్ల



గౌడ్ అన్నారు. మనం నాటిన మొక్కలే కాలుష్యాన్ని తగ్గించి గ్లోబల్ వార్మింగ్ ప్రభావాన్ని నివారించడంలో చెట్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి అన్నారు. ఈ ఏడాది ఎల్ లినో ప్రభావం వల్ల వర్షాలు లేక కరువు ఏర్పడిందో రాబోయే రోజుల్లో చెట్లు లేక పర్యావరణం కాలుష్యమై వర్షాలు కురవక విపరీతమైన కరువు ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఒక బాధ్యతగా మొక్కలు నాటాలని, మొక్కలు నాటడంతోనే సరిపోదని వాటిని పెద్ద ఎత్తున కరువు ఏర్పడే అవకాశం ఉందని కావున ఈరోజు మనం నాటే మొక్కల వల్ల పచ్చదనం ఏర్పడి వాతావరణంలో మార్పులు చెంది భారీ వర్షాలు చూపిస్తాయని ఆయన అన్నారు. అనంతరం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజేందర్ గౌడ్,ఎంపీడీవో రమేష్ ప్రజలకు మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల్లో ఘనంగా వనమహోత్సవం

పచ్చదనంతో ఆరోగ్యకరమైన వాతావరణం – డీఎంహెచ్ఓ డా. ఏ. శ్రీనివాసులు

మహబూబ్‌నగర్, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ):< వనమహోత్సవంలో భాగంగా మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల ఆవరణల్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్క నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలతో పాటు పరిశుభ్రతకు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. మొక్కల పెంపకం ద్వారా నీడ, స్వచ్ఛమైన గాలి, ఆక్సిజన్ లభించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు సిబ్బంది చొరవ చూపాలని ఆయన సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అవి చక్కగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కార్యక్రమంలో డా. రాజు, డా. రబ్, హెల్త్ ఎడ్యుకేటర్ హన్మంతు, ఎం పి హెచ్ ఈ ఓ సుభాష్ చంద్రతో పాటు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 25:( ప్రజా జ్యోతి బ్యూరో ): 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు, జిల్లా అంధత్వ నియంత్రణాధికారి డా. సునీత కలిసి ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. ర్యాలీలో “నేత్రదానం – మహాదానం”, “నేత్రదానం చేయండి – చిరంజీవిగా జీవించండి”, “ఒక్కరి నేత్రదానం – ఇద్దరికీ జీవనదానం” అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతరం డా. ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ.. నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యంగా ఉన్న కంటి నల్లపాప (కార్నియా)ను దానం చేయవచ్చని తెలిపారు. నేత్రదానానికి సంబంధించి




వ్యక్తి జీవించి ఉన్నప్పుడే అంగీకార పత్రం ఇవ్వడం, మరణానంతరం నేత్రదానానికి సంబంధించిన అంగీకారం నమోదు చేయడం వంటి ప్రక్రియలను కుటుంబ సభ్యులు ముందుగానే తెలుసుకోవాలని సూచించారు. మరణించిన వ్యక్తి నేత్రాలను సాధ్యమైనంత త్వరగా, సాధారణంగా ఆరు గంటలలోపు సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. నేత్రదానం ద్వారా చూపు కోల్పోయిన వారికి కార్నియా మార్పిడి ద్వారా దృష్టిని పునరుద్ధరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నేత్రదానం గురించి ప్రజలు అపోహలకు గురికాకుండా వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రామ్ అధికారి డా. రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ హన్మంతు, సుభాష్ చంద్ర, ఎస్ వి ఎస్ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డా. అసిరెడ్డి. బీచుపల్లి గౌడ్, రాంరెడ్డి, సోలమన్, మురళి, సునీత, రామాదేవి, నాగరాజుతో పాటు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి): పర్యాటకులను ఆకర్షించేలా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వర్షాభావ పరిస్థితులు, నీట్–పీజీ పరీక్షల ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు ఖీమ్య నాయక్, వినోద్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను పరస్పరం అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం, సూచిక బోర్డులు, ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రతి పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, బాధ్యతలు, కాలపరిమితి నిర్ణయించాలని తెలిపారు. స్థానిక కళలు, హస్తకళలు, ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యం కల్పిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, కళలు, చారిత్రక వారసత్వం, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసి ‘బ్రాండ్ తెలంగాణ’కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. వర్షాభావంపై అప్రమత్తంగా ఉండాలి రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చివరి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని, గత వానాకాలంలో 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు




వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితుల ప్రభావాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సూచించారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి లభ్యతపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా మినుములు, వేరుశనగ తదితర ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఆరుతడి పంటల సాగుపై రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా పర్యాటక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఎస్ఎఫ్ఐ వినతి..



**పరకాల ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు నిర్మించాలని, కళాశాల ప్రధాన గేటు వద్ద అటెండర్‌ను నియమించాలని కోరారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు పరకాల పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, మండల అధ్యక్షుడు కోగిల సాయి తేజ, మండల ఉపాధ్యక్షుడు కొమ్ముల రాహుల్, శివ, భరత్, సన్నీ, మహేష్, సందీప్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- మొక్కలు నాటుదాం భావి తరాలకు బాటలు వేద్దాం
- కాలుష్య రహిత సమాజమే లక్ష్యంగా మొక్కలు నాటుదాం
- గ్రామ సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి



**రాయపర్తి ఆగస్ట్ 25 ప్రజా జ్యోతి :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని గాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి, డి ఎల్ పి ఓ వేదవతి. ఎంపీడీవో పాక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆమె రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించానప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు ప్రాణవాయువును అందిస్తాయన్నారు. ప్రకృతినీ కాపాడాలని కోరారు. వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలు చెప్తారని అన్నారు. వృక్షాలను పెంచి పోషించినప్పుడే అవి రక్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ వేదవతి, మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో పాక శ్రీనివాస్, ఈఓపిఆర్‌డి కూచన ప్రకాష్, ఏపీఓ కుమార్, హెచ్ఎం కృష్ణమూర్తి, సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాకూబ్ నాయక్, కారోబార్.రామచంద్రయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తిలో ఘనంగా బీపీ మండల్ 108వ జయంతి వేడుకలు


- బిపి మండల్ ఆశయాలు సాధించడమే ఆయనకు నిజమైన నివాళి.
- బిసి హక్కుల సాధన సమితి
- మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు



**రాయపర్తి ఆగస్టు 25 ప్రజా జ్యోతి :** దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలకు సకల రంగాలలో వాటా సాధించినప్పుడే బీపీ మండల్ ఆశయం నెరవేరుతుందని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రములో బిసి హక్కుల సాధన సమితి గౌరవ అధ్యక్షుడు గజవెల్లి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లా ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బిపి మండల్ 108వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వన్నాల శ్రీరాములు, ప్రసాద్,ఎల్లాగౌడ్ లు మాట్లాడుతూ బిసి సామాజిక వర్గానికి చెందిన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 1979 జనవరి 1న ఏర్పాటు చేసిన రెండవ బిసి కమీషన్ కు ఛైర్మన్ గా వ్యవహరించి 1980 డిసెంబర్ 31న తన నివేదికను ప్రభుత్వానికి అందించిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను పట్టించుకోలేదన్నారు. అప్పటి వరకు కేవలం 5శాతం మాత్రమే బిసి లకు రిజర్వేషన్లు అందుతుండగా అగ్రకులాల ఆందోళనల మధ్య 1990లో విపి సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసుల ఆధారంగా 27శాతం రిజర్వేషన్లు ఖరారు చేశారన్నారు. ఇందిరా సాహ్ని కేసులో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత1992 నుంచి మాత్రమే రిజర్వేషన్లు అమలు అవుతున్నాయన్నారు. మండల్ కమీషన్ సిఫారసులను అమలు చేసినందుకు నాటి అగ్రకుల పార్టీలు విపి సింగ్ ప్రభుత్వాన్ని పడగొట్టాయన్నారు. నేటికీ ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తూ, ఉద్యోగాలు రిజర్వేషన్లు దక్కకుండా అగ్రకుల పార్టీలు కుట్రలు చేస్తున్నారన్నారు. బిజెపి పార్టీ లోపాయికారీగా అనిల్ మిశ్రాకు మద్దతు ఇస్తూ అనిల్ మిశ్రా మొదలు పెట్టిన యాంటీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని తెరపైకి తెస్తుందన్నారు. ఇప్పటికైనా అన్ని అగ్రకుల పార్టీల వెనుక ఉన్న బీసీలంతా ఏకమై అన్ని రంగాల్లో బిసిల వాటా సాధించడానికి బిసి హక్కుల సాధన సమితి నిర్మించే బలమైన ఉద్యమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగపురి రాంబాబు సలహాదారు ఎనగందుల శ్యాంసుందర్ మండల కోశాధికారి పాము మనోహర్ ఉపాధ్యక్షులు సదా శ్రీనివాస్ దేశబోయిన ఉపేందర్ వీరబ్రహ్మం కృష్ణ శ్రీను పట్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో బాధపడుతున్న పెండ్లి వెంకన్న, యాకయ్య తల్లికి ఆర్థిక సహాయం

ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 25 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్లి వెంకన్న, యాకయ్య తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఇంటివద్ద పరామర్శించి, ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ స్థానిక నాయకులు అయిన పుల్ల ఎల్లగౌడ్, దేశబోయిన ఉపేందర్, వీరమనేని సత్యనారాయణ రావు, బోగెల్లి సంపత్ రావు, ఏనబోతుల దేవేందర్, కొత్త నాగిరెడ్డి, కర్ర ప్రవీణ్ రెడ్డి, చౌద దేవేందర్, గుంటుక నాగరాజు, అడ్లూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి వెంట పాఠశాల నుంచి.. తండ్రి గర్వపడే స్థాయికి

కష్టాలను అధిగమించి పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించిన శాలిని






**భీమదేవరపల్లి ఆగస్టు 25 ప్రజా జ్యోతి :** మండలం లోని ముల్కనూర్ నుంచి విద్యాభ్యాసాన్ని ప్రారంభించి, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ కష్టపడి చదివిన డ్యాగల శాలిని కెమిస్ట్రీలో పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించారు. హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ కెమిస్ట్రీ విభాగంలో ప్రొఫెసర్ సుబిత్ కుమార్ సాహ పర్యవేక్షణలో క్యాన్సర్ చికిత్స, జన్యు పంపిణీ, నాడీ క్షీణత వ్యాధులకు ఉపయోగపడే నానో ఔషధాల అభివృద్ధిపై పరిశోధన చేశారు. ఐదేళ్ల పరిశోధనా కాలంలో 11 అంత ర్జాతీయ పరిశోధనా పత్రాలు, ఒక అధ్యయన పుస్తకాన్ని ప్రచురించడంతో పాటు ఐదు పేటెంట్లు దాఖలు చేశారు. తైవాన్‌లోని నేషనల్ చెంగ్ కుంగ్ విశ్వవిద్యాలయం, ముంబై బాబా అణు పరిశోధనా కేంద్రం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల్లో పరిశోధనా శిక్షణ పొందారు. అంతర్జాతీయ సదస్సుల్లో ఉత్తమ పోస్టర్, ఉత్తమ మౌఖిక ప్రదర్శన అవార్డులతో పాటు బంగారు పతకం, నగదు బహుమతులు అందుకున్నారు. ఆమె ప్రతిభను గుర్తించిన చైనాలోని ప్రతిష్ఠాత్మక హార్బిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, షెన్‌జెన్ ఇన్‌స్టిట్యూట్‌ల నుంచి రెండు పోస్ట్‌డాక్టరల్ అవకాశాలతో పాటు సహాయ ఆచార్యురాలి ఉద్యోగ అవకాశం లభించింది. తమ వంశంలోనే తొలి పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించిన శాలిని తమ కుమార్తె కావడం గర్వంగా ఉందని తల్లిదండ్రులు డ్యాగల సారయ్య, డ్యాగల సత్యవతి తెలిపారు. శాలిని ఘనతపై తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఏరుకొండ నరసింహస్వామి, అనంతుల శ్రీనివాస్, కాసగాని సురేష్, వలస సతీష్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు







- హెవీ వాహనాలకు నగరానికి దూరంగా పార్కింగ్ ప్రదేశాలు..
- రహదారులపై ఎడ్జ్ లైన్లు స్పష్టంగా ఉండాలి
- వరంగల్ సి పి ఎన్.శ్వేత,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, (ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయడంతో పాటు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఈఈ దేవిక జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి :** సమావేశంలో పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రైవేట్ బస్సులు, ట్యాక్సీ వాహనాలను రహదారుల పక్కన ఇష్టారీతిన నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రంగలీలా మైదానం, హయగ్రీవాచారి మైదానాల్లో వాహనాలను నిలిపేలా మున్సిపల్, కుడా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని, రహదారులపై ఎడ్జ్ లైన్లు స్పష్టంగా కనిపించేలా మార్కింగ్ చేయాలని సూచించారు. నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, రహదారులపై విద్యుద్దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను వీలైనంత త్వరగా సమీపంలోని ఆసుపత్రులకు తరలించేలా అత్యవసర వాహనాల డ్రైవర్లు, బ్లూకోల్ట్స్ సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రమాద ప్రాంతాల నుంచి బాధితులను వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా ఆసుపత్రులకు తరలించే విధంగా మ్యాపింగ్ చేపట్టాలని సూచించారు.

**బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక దృష్టి :** జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున రహదారి వెడల్పు చేసిన ప్రాంతంలో డివైడర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోతననగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రహదారులను ఆనుకుని హెవీ వాహనాలు, ప్రైవేట్ బస్సులు పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాల ముప్పు ఉందని తెలిపారు. నగరానికి దూరంగా ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి వాహనాలను అక్కడే నిలిపేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వాహన యజమానులతో అధికారులు మాట్లాడి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

**వెండింగ్, వినాయక విగ్రహాలకు ప్రత్యేక స్థలాలు :** నగరంలోని ఫుట్‌పాత్‌లను ఆక్రమించడంతో పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. స్ట్రీట్ వెండర్స్ కోసం ప్రత్యేక వెండింగ్ జోన్లను ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని సూచించారు. వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ విక్రయాలు చేయకుండా నిర్దేశిత వెండింగ్ జోన్లలోనే వ్యాపారం చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా గణపతి విగ్రహాలను ప్రధాన రహదారుల పక్కన విక్రయించకుండా, ప్రజలకు ఇబ్బంది కలగని ఖాళీ ప్రదేశాల్లో విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మట్టి గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపనపై ప్రజలకు అవగాహన కల్పించాలని, విగ్రహాల క్రయవిక్రయాలకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్లు ఎన్.రవి, శేషాద్రి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్, ఆర్అండ్‌బీ ఎన్‌హెచ్ ఈఈ కిరణ్‌కుమార్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారులు, రవాణా, పోలీస్, విద్యుత్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ అరెస్ట్...

- రూ.1.25 కోట్ల విలువైన 251 కిలోల గంజాయి స్వాధీనం...
- ద్విచక్ర వాహనం, రూ.9 వేల నగదు, సెల్‌ఫోన్ సీజ్..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ఆధ్వర్యంలో దామెర పోలీసులు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు చేసి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన ముదిగొండ నాగేశ్వర్‌రావు (55) సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక విచారణలో ఒడిశా రాష్ట్రానికి చెందిన రమేష్, సుధాకర్ వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తన నెట్‌వర్క్ ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడైనట్లు పేర్కొన్నారు.

నిందితుడి నుంచి అందిన సమాచారంతో అతని ఇంట్లో సోదాలు నిర్వహించిన పోలీసులు సుమారు 251 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.1.25 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. అదేవిధంగా ఒక ద్విచక్ర వాహనం, రూ.9 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి నుంచి గంజాయి కొనుగోలు చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులను కూడా పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై తెలంగాణ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని అధికారులు తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి స్మగ్లర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి, ఆత్మకూర్ సీఐ సంతోష్, దామెర ఎస్ఐ వీరభద్రరావు, శాయంపేట ఎస్ఐ పరమేశ్వర్, పరకాల ఎస్ఐ రఘుపతి, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు దామెర, శాయంపేట పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

## పురుగుల నివారణకు సుటాతీయాన్‌ను వినియోగించండి..

సుదర్శన్ కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ కిషోర్ రెడ్డి..



**పరకాల, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** శాయంపేట మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో సుదర్శన్ ఫార్మ్ కంపెనీ డీజీఈ రాజు ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏరియా సెల్స్ మేనేజర్ కిషోర్ రెడ్డి హాజరై మాట్లాడారు.. పత్తి పంటలో తెల్లదోమ, పచ్చదోమ, పేనుబంక, పిండినల్లి వంటి రసం పీల్చే పురుగుల నివారణకు సుదర్శన్ ఫార్మ్ కెమికల్స్ వారి సుటాతీయాన్ మందును, సుఫ్లెక్స్ గుళికలు, అఖండను వినియోగించాలని రైతులకు సూచించారు. వివిధ గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి పత్తి పంటలను పరిశీలించారు. రసం పీల్చే పురుగుల వల్ల పంటకు కలిగే నష్టాన్ని రైతులకు వివరించారు. తెల్లదోమ, పచ్చదోమ ఆకుల రసాన్ని పీల్చడం వల్ల ఆకులు పసుపు రంగులోకి మారి ముడుచుకుపోతాయని తెలిపారు. అదేవిధంగా పత్తిలో వచ్చే పేనుబంక, పిండినల్లి మొక్కలపై జిగట పదార్థాన్ని విసర్జించడం వల్ల ఆకులపై నల్లటి బూజు ఏర్పడుతుందని, దీంతో కిరణజన్య సంయోగక్రియ తగ్గి పంట దిగుబడి పడిపోయే అవకాశం ఉందని వివరించారు. ఇలాంటి పురుగుల నివారణకు సుటాతీయాన్‌ను వినియోగించాలని రైతులకు సూచించారు. పత్తి పంటలో సకాలంలో పురుగు నివారణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అదేవిదంగా పొలంలో ఆకుచుట్టూ పురుగులకు సుఫ్లెక్స్ గుళికలను వాడాలని, కంపెనీకి సంబంధించిన అన్ని రకాల ప్రాడెక్టుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ వికాస్ రెడ్డి రైతులు నోముల స్వామినాదం, ఆలేటి శ్రీనివాస్, కూకుడి బాపూరావు, వీరన్న, గంగుల మల్లారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల బిక్షపతికి నివాళులు అర్పించిన జర్నలిస్టులు..



**పరకాల, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** పరకాల చట్టం దినపత్రిక రిపోర్టర్ ఓదెల శివకుమార్ తండ్రి పరమపదించడంతో జర్నలిస్టులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబ సభ్యులను కలిసి, తండ్రి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తండ్రిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని జర్నలిస్ట్ మిత్రులు సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుమంత్, చంద్రమౌళి, రాజు, వేణు, రాజకుమార్, రవీందర్ జీ, నాగేంద్ర, రవికుమార్, విజయ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## గందె సత్యానందంను పరామర్శించిన నాగూర్ల వెంకటేశ్వర్లు..



**పరకాల, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు తండ్రి గందె సత్యానందం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద హైటెక్ సిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను సంప్రదించి గందె సత్యానందం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందుతున్న వైద్య చికిత్సపై వివరాలు తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. గందె సత్యానందం త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నాగూర్ల వెంకటేశ్వర్లు తెలిపారు.

## జత్రం తండాలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

సర్పంచ్ స్వప్న విజయ





**రాయపర్తి ఆగస్టు 25 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జత్తురం తండాలో మంగళవారం నూతన గ్రామపంచాయతీ భవనం ముందు వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ్, సర్పంచ్ రవి నాయక్, కార్యదర్శి శైలజ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. మొక్కలు నాటకానే సరిపోదని వాటిని సంరక్షించినప్పుడే అవి భావితరాలకు ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు. పర్యావరణ కాలుష్యం ఏర్పడితేనే వర్షాలు పడవని వర్షాలు సమృద్ధిగా కొరియాలంటే పచ్చదనం వేల్లి విరిసెల ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి నాయక్, కార్యదర్శి శైలజ,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్టే ప్రగతికి మెట్టు

అలియాబాద్ సర్పంచ్ సనత్‌కుమార్..



**పరకాల ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా మంగళవారం పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శాతరాశి సనత్‌కుమార్ పటేల్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పచ్చని చెట్టే ప్రగతికి మెట్టు అని పేర్కొన్నారు. మొక్కలను విరివిగా నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చన్నారు. రాబోయే తరాలకు ప్రకృతి వైపరీత్యాల ముప్పు తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు,వార్డు మెంబర్లు, ఆశా వర్క్, అంగన్వాడీ టీచర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో రూ.20 లక్షలతో సిసి రోడ్డు పనులు

తుంగతుర్తి, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని అన్నారం గ్రామంలో 4వ వార్డులో ఎంపీ, ఎమ్మెల్యే నిధుల నుండి రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి సహచర పాలకవర్గం, వివిధ పార్టీల నాయకులతో కలిసి





శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో సిసి రోడ్డు పనులు పూర్తయితే స్థానికులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని వివిధ వార్డులో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, గ్రామ ఉపసర్పంచ్ వెలిశాల సరిత, గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సైదులు, దొంగరి శ్రీను, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

**తూర్పు గూడెం లో ఉత్సాహంగా వన మహోత్సవ కార్యక్రమం**

**మొక్కలు నాటి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దాసరి రేణుక శ్రీను**

తుంగతుర్తి, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి): భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని గ్రామ సర్పంచ్ దాసరి రేణుక శ్రీను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమాత్సవంలో భాగంగా మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో గ్రామ పాలకవర్గం, స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వన



మహోత్సవం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదని, దానిని ఒక సామాజిక ఉద్యమంగా పండుగగా నిర్వహించుకుందామని అన్నారు. చక్రవర్తి అశోకుడికి ఓ వృద్ధుడు చెప్పిన భావితరాల కోసం మొక్కలు నాటుతున్నాను అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, భావితరాలకు పచ్చని భూమిని అందించాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కళ్యాణ్, గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పోలేపాక రామచంద్రు, హాజారి శ్రీను, గుండగాని మహేందర్, రమేష్, వెంకన్న, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలు

హుజూర్ నగర్ ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026–27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హుజూర్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామారావు, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఎస్. బాలరాజు తెలిపారు. ఇంటర్, ఐటీఐ పూర్తి చేసిన వారు వయసుతో సంబంధం లేకుండా బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరవచ్చన్నారు.

అభ్యర్థులు సెప్టెంబర్ 9లోపు braouonline.in, braou.ac.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, హుజూర్‌నగర్ స్టడీ సెంటర్‌లోనూ ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. డిగ్రీ మధ్యలో మానేసిన వారు, ఉద్యోగులు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాల పని దినాల్లో స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని, సందేహాల నివృత్తికి భూక్యా సైదా నాయక్: 9502800262ను సంప్రదించాలని కోరారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు

మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందెశ్వర్ ప్రసాద్( బీపీ మండల్ )109 వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బీసీ జేఏసి పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీలను పట్టిపీడిస్తున్న పేదరికం, వెనకబాటుతనం నుండి బయటపడేసేందుకు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ చేసిన కృషి మరువలేనిదన్నారు. 1980లో బీసీ కమిషన్ అధ్యక్షుడిగా ఆయన చేసిన సిఫారసుల వలనే ప్రభుత్వ ఉద్యోగాలు విద్యాసంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు వచ్చాయన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య, రేవంత్, మహేష్ సంతోష్ నరేష్ చింటూ,అభిలాష్, సమీర్,సాత్విక్, అక్షయ వైష్ణవి,నికిత, కార్తీక్, లలిత,గౌతమీ,నందిని తదితరులు పాల్గొన్నారు.



## వనం ఉంటే వర్షం... వర్షం ఉంటే జీవనం

**గ్రామాల్లో వన మహోత్సవ ప్రారంభంతో పండుగ వాతావరణం**

**మొక్కలు నాటిన సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు**

తుంగతుర్తి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): వనం ఉంటే వర్షం... వర్షం ఉంటే జీవనం. మొక్క నాటడం మన బాధ్యత.. మొక్కను కాపాడటం మన కర్తవ్యం" అనే సందేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం తుంగతుర్తి మండల వ్యాప్తంగా ఉత్సాహంగా ప్రారంభమైంది. మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా సర్పంచులు, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, యువత, మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అడవులు, పచ్చదనం పెరిగితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని, వర్షపాతం పెరగడంతో పాటు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేందుకు చెట్లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కను నాటడమే కాకుండా, దానిని సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.వన మహోత్సవం కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా



భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించే సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాల్లో విస్తృతంగా పచ్చదనం పెంచేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని కోరారు.

## రేషన్ డీలర్ల అక్రమ దందాపై చర్యలు చేపట్టాలంటూ.. ఆర్డీవో కి సీపీఐ నాయకుల పిర్యాదు

మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ): కొందరు రేషన్ డీలర్ల అక్రమ దందాపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటూ మంగళవారం సిపిఐ పార్టీ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఎస్. రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లుమాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో రేషన్ డీలర్లు కొత్తగా పెళ్లయి వెళ్ళిపోయిన,చనిపోయిన వ్యక్తులను నెలరోజు లు కాక ముందుకే వారి పేర్లనుతొలగిస్తున్నట్టుగా కార్డు హోల్డర్ల కు చెబుతున్నారు కానీ, డీలర్లు ప్రభుత్వం దగ్గర నుండి వారి పేరు మీద రేషన్ తీసుకొని పక్కదారిపట్టిస్తున్నారని ఆరోపించారు. ఒక్కొక్క డీలర్ దగ్గర అక్రమంగా 30 నుండి 50 మంది పేర్ల వరకు వారి లిస్టులో ఉన్నాయని, కానీ సంవత్సరాల తరబడి వారి పేర్లను తొలగించ కుండా రేషన్ బియ్యాన్ని స్వాహా చేస్తున్నారన్నారు.ఇట్టి విషయాలపై ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాప్రతినిధిగా గ్రామ సర్పంచ్ లు,గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లను ఆశావర్కర్లను వీరితో పాటు, మేధావివర్గాన్ని కమిటీ గా వేసి, వీరందరితో ప్రతి నెల రీసర్వ్ చేసి ఎంత రేషన్ వస్తుంది, ఎంత రేషన్ ప్రజలకు ఇస్తున్నారు, మిగిలింది ఎంత అనే విషయాలు ప్రభుత్వానికి లెక్క చెప్పవలసిన అవసరం వారికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని ప్రస్తుతం ఎవరు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ప్రస్తుతం మూడు నెలల రేషన్ ప్రభుత్వం ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ఒక్కొక్క డీలర్ దగ్గర ఐదునుండి పది క్వింటాల వరకు బియ్యం నిల్వలు అదనంగా ఉండొచ్చని,వాటిని డీలర్లు పక్కదారి పట్టిస్తూ అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ అక్రమ తంతు బయటపడకుండా లబ్ధిదారులకు బియ్యం స్టాక్ రాలేదంటూ మాయమాటలు చెప్పి మభ్యపెడుతున్నారని, కొందరు డీలర్లు



లబ్ధిదారులను హీనం చేసి మాట్లాడు తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు 60 సంవత్సరాలు దాటిన తర్వాత రిటైర్మెంట్ ఇస్తున్నారు కానీ దశాబ్దాల తరబడి డీలర్లుగా కొనసాగుతున్న వారికి రిటైర్మెంట్ లేకుండా పోవడంతో వారు రేషన్ దందా నడిపిస్తున్నారని వారన్నారు. డిగ్రీలు పుచ్చుకున్న నిరుద్యోగ యువతీ,యువకులు వేల సంఖ్యలో ఉన్నారని, వయసు మళ్ళిన వారిని తొలగించి,రేషన్ డీలర్లుగా చదువుకున్న యువతీ యువకులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ డీలర్ల అక్రమ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజనపెల్లి రామలింగం మండల సమితి సభ్యులు సాలె జగన్, గువ్వల మట్టయ్య, మహిళా సమైక్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ,ఎస్కే షమీం తదితరులున్నారు.

## కొత్త తరాల ఉద్యమాలు ప్రభుత్వాలకు సవాల్

హుజూర్ నగర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను, అభ్యుదయ ఆలోచనలను నిర్బంధంగా అణిచివేసేందుకు ప్రయత్నించే ప్రభుత్వాలకు జెన్ జీ, జెన్ ఆల్ఫా వంటి కొత్త తరాలు తమ సరికొత్త ఉద్యమాలతో





సవాలు విసురుతున్నాయని ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు అందె సత్యం అన్నారు.

పట్టణంలోని టౌన్ హాల్ నందు సోమవారం సాయంత్రం స్పందన సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జిల్లా ఫార్మసీ ఆఫీసర్‌గా ఉద్యోగ విరమణ చేసిన కాకి పరాబ్‌కుమార్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి పలువురు ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. అందె సత్యం మాట్లాడుతూ నిబద్ధతతో కూడిన ఆచరణతో స్పందన సంస్థ పట్టణంలోని అన్ని వర్గాల ఆదరణ పొందిందన్నారు. ప్రజల సమస్యలు, సామాజిక అంశాలపై స్పందిస్తూ నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగన్న మాట్లాడుతూ.. సమాజం మానవీయంగా పురోగమించేందుకు ప్రేమ ప్రేరణగా, ప్రశ్న ఒక సాధనంగా నిలుస్తాయని అన్నారు. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. డా. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పరాబ్‌కుమార్ చురుకైన పాత్ర పోషించారని అభినందించారు. మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. మోడల్ రోడ్, టౌన్‌హాల్ వంటి నిర్మాణాత్మక కార్యక్రమాల్లో స్పందన సంస్థ అందరినీ కలుపుకొని ముందుకు సాగిందన్నారు. భవిష్యత్‌లోనూ తమ సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సభలో వచ్చిన సూచనల మేరకు ప్రభుత్వ వైద్య సేవల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ, ఉద్యోగ, సాంస్కృతిక సంఘాల నాయకులు పరాబ్‌కుమార్ ప్రభుత్వ వైద్యశాలలో ఫార్మసిస్ట్‌గా అందించిన సేవలను, స్పందన సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషిని అభినందించారు. పరాబ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆందోళనకరంగా మారుతున్న సామాజిక వాస్తవాలను మంచి దిశగా మళ్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. అన్ని వర్గాల ఆదరణతోనే స్పందన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం కళాకారులు ప్రబోధాత్మక గీతాలతో అలరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, పల్లె వెంకట్‌రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, మేకల నాగేశ్వర్‌రావు, కంబాల శ్రీనివాస్, హరిబాబు, కాకి అజయ్, ఎం. వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, కె.వి. సత్యనారాయణ, ఆర్. శ్రీనివాస్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యమే లక్ష్యం

గరిడేపల్లి,ఆగస్టు 25(ప్రజా జ్యోతి): విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంచడంతో పాటు అభ్యసన



సామర్థ్యాలను మెరుగుపరచడ మే విద్యాశాఖ లక్ష్యమని ఏఎంఓ (అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్) హరికృష్ణ అన్నారు.గరిడేపల్లి జడ్పీహెచ్ ఎస్‌లో యూపీ లెవెల్ మ్యాథ్స్ కాంప్లెక్స్, కీతవారి గూడెం జడ్పీహెచ్ఎస్ లో యూపీ లెవెల్ తెలుగు కాంప్లెక్స్ సమావేశాలను మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్‌తో కలిసి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఐపి) అమలుపై కీలక సూచనలు చేశారు.విద్యార్థుల స్థాయిని గుర్తించి,వారికి అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని సూచించారు.

గణితంలో ప్రాథమిక భావనలు స్పష్టంగా అర్థమయ్యేలా బోధించడంతో పాటు,తెలుగు విషయంలో చదవడం,రాయడం గుర్తించడం వంటి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రతి విద్యార్థి విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హరికృష్ణ సూచించారు.

ఉపాధ్యాయులు సమన్వయం తో పనిచేసి ఎల్ఐపి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే విద్యార్థుల అభ్యసన స్థాయిలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు.

ఈ సందర్భనలో ఆర్పీలు పి. శ్రీనివాస్,కే.వెంకటేశ్వరరావు, బికోజు,నాగేశ్వరరావు,విజయకుమారి,ప్రధానోపా ధ్యాయురాలు సువర్ణ,ఉపాధ్యాయులు అనిల్ కుమార్, కొణతం వెంకటరెడ్డి, నరసింహారావు,భాగ్యలక్ష్మి , ధనలక్ష్మి , సీఆర్పీలు ఆర్.రామ కృష్ణ,ఏ.అశోక్ కుమార్,జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి..

**ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలి...**

**మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

నల్గొండ ఆగస్టు 25, (ప్రజా జ్యోతి ): భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, అది పెద్ద





వృక్షంగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు.మంగళ వారం హైదరాబాద్ రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వన మహోత్సవంలో మేయర్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. నేటి మొక్కలే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన జీవనానికి ఆధారం అని అన్నారు. నల్గొండ నగరంలో పచ్చదనం పెంచేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా కృషి చేస్తోంది. విద్యార్థులు మొక్కలను తమ సొంత మొక్కలుగా భావించి సంరక్షించాలి" అని మేయర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ మహమ్మద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, పెరిక స్వాతి, కమిషనర్ బి. వంశీకృష్ణ, అధికారులు, హరితహారం సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక చేతివృత్తిదారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆర్‌అండ్‌బీ డీఈఈ కి బీజేపీ వినతి**

హుజూర్ నగర్ ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి): పట్టణంలోని ఆర్‌అండ్‌బీ శాఖ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో స్థానికంగా 30–40 ఏళ్లుగా కులవృత్తులు, చేతివృత్తులు చేసుకుంటూ జీవిస్తున్న వారికి తొలి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ బీజేపీ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి మంగళ వారం ఆర్‌అండ్‌బీ డీఈఈ రమేష్‌కు



వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. తరతరాలుగా చిన్నచిన్న వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న స్థానికులకు షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్థానికుల సమస్యను అధికారులు సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో బాధితుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, మేళ్లచెరువు లక్ష్మణ్, చుక్క హరీష్, సతి బల్వంత్ సింగ్, బాధితులు మంగమ్మ, నాగమణి, మేరీ, ఈశ్వరమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో 3వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు

**–ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వరరావు**

హుజూర్ నగర్ ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ హుజూర్‌నగర్‌లో వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు 3వ విడత వాక్–ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వరరావు



పత్రిక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఐటీఐ ప్రాంగణంలో జరిగే అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు www.iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని అభ్యర్థులకు ఐటీఐలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అడ్మిషన్ కోసం ఎస్ఎస్‌సీ మెమో, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు 3, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు నచ్చిన ట్రేడ్‌లో అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ కోరారు. వివరాలకు 82475 06920, 84990 84414, 82474 43682, 91602 84139 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# మన అడవి - మన సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ఇందల్వాయి (ప్రజాజ్యోతి) ఆగస్టు. 25** ఇందల్వాయి: మండల కేంద్రంలోని అంశాన్‌పల్లి సెక్షన్ బీట్ పరిధిలోని కాంపౌండ్ నంబర్ 416లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రవి మోహన్ భట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రామడుగు సర్పంచ్ రమేష్ ఉపసర్పంచ్ ఎల్. రాజేశ్వర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి మోహన్ భట్ మాట్లాడుతూ



"మన అడవి -- మన సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వన మహోత్సవం ద్వారా పచ్చదనం పెంపొందించి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. తెలంగాణలో వనమహోత్సవం కార్యక్రమం విస్తృతంగా మొక్కలు నాటడం, వాటి సంరక్షణపై దృష్టి సారిస్తోంది. అనంతరం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ "పచ్చదనమే ఊరికి చల్లదనం" అని పేర్కొన్నారు. గ్రామంలో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, అటవీ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఘనంగా ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు



**నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ 50వ జన్మదిన వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ద్యాగసరీన్ భక్త మార్కండేయ మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ ఎందరో పసిపిల్లలకు ప్రాణదాతగా నిలుస్తూ తన సొంత సంక్షేమ నిధుల ద్వారా వారికి తగిన చికిత్స అందించడం అలాగే ఆపత్కాలంలో ఉన్న ప్రతి కార్యకర్తను ఆదుకోవడం ఆయన విశాల హృదయానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. అలాగే తాను స్థాపించిన ధర్మపురి ఫౌండేషన్ ద్వారా గవర్నర్ గారి చేతుల మీదుగా నలుగురు కార్యకర్తలకు ఆర్థిక సాయం చేశారన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకుంటూ బడుగు బలహీన వర్గాలను తన ట్రస్టు ద్వారా చేయూతను అందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు మంత్రి రాజేందర్ గౌడ్ ,భూషణ్ సర్పంచులు గంగాధర్ సుంకరి రాజు ,కాంతారావు జిల్లా నాయకులు మైసరాద, శ్రీనివాస్ గౌడ్, పిల్లి శ్రీకాంత్ మండల మోర్చా అధ్యక్షులు బండారి రాజశేఖర్ ,రాము నాయకులు బందెల ఆనంద్, గంగాధర్ , ప్రవీణ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి
- మొక్కల పెంపకంతో భావితరాలకు పచ్చని భవిష్యత్తు
- రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ విక్టర్











**కామారెడ్డి టౌన్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన అన్నారు. మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, నాటిన ప్రతి మొక్కను వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాఘవపూర్ ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ విక్టర్, డీఎఫ్ఓ నీరజ్, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, ఇతర శాఖల అధికారులు, గీత కార్మికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాఘవపూర్ పరిసర ప్రాంతంలో 1,200 ఈత మొక్కలను నాటారు. పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడంతో రాఘవపూర్ ప్రాంతంలో పచ్చదనం మరింత పెరిగేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖలకు మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తిస్థాయిలో సాధించాలని ఆదేశించారు. కేవలం లక్ష్యాలను చేరుకోవడం మాత్రమే కాకుండా నాటిన మొక్కల మనుగడకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలో నాటిన మొక్కలను నిరంతరం పర్యవేక్షించి, వాటికి అవసరమైన నీరు, రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు కీలక పాత్ర పోషిస్తాయని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. చెట్ల సంఖ్య తగ్గడం వల్ల పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనం విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణాలు, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట అనువైన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల కేవలం పచ్చదనం మాత్రమే కాకుండా భవిష్యత్తులో అనేక పర్యావరణ ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. చెట్లు గాలిని శుద్ధి చేయడంలో, ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో, నేల సంరక్షణలో, జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

వన మహోత్సవం సామాజిక బాధ్యత:

వన మహోత్సవాన్ని కేవలం ప్రభుత్వ శాఖలు నిర్వహించే కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజలు, యువత, విద్యార్థులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, గీత కార్మికులు తదితరులు విస్తృతంగా పాల్గొని పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రతి ఇంటి పరిసరాల్లో, ప్రతి గ్రామంలో వీలైనంత మేర మొక్కలు నాటి వాటిని కాపాడాలని అన్నారు.

**మొక్కలను కాపాడితేనే కార్యక్రమం విజయవంతం:**

మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, పశువుల నుంచి రక్షించడం, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయడం, ఎండాకాలంలో ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటి ఫొటోలు తీసుకోవడం మాత్రమే కాకుండా అవి బతికి పెద్ద చెట్లుగా ఎదిగేలా చూడడమే వన మహోత్సవం యొక్క అసలు ఉద్దేశ్యమని పేర్కొన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రస్తుత తరమే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. ప్రకృతి వనరులను కాపాడుతూ పచ్చదనాన్ని విస్తరించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తే జిల్లాను మరింత పచ్చగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.రాఘవపూర్‌లో నాటిన 1,200 ఈత మొక్కలు భవిష్యత్తులో పచ్చని వాతావరణాన్ని అందించడంతో పాటు గీత కార్మికుల జీవనోపాధికి కూడా ఉపయోగపడేలా సంరక్షించాలని అధికారులను కోరారు. ఈత చెట్ల పెంపకానికి అవసరమైన చర్యలను చేపట్టాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ, పచ్చదనం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు.

**అధికారులకు ప్రత్యేక సూచనలు:**

జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తిచేయడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాంతంలో నాటిన మొక్కల సంఖ్య, వాటి మనుగడ, సంరక్షణ చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ప్రజల్లో మొక్కల పెంపకంపై మరింత అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రవి తేజ, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, పీడీ మెప్మా శ్రీధర్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు, గీత కార్మికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలు నాటిన కార్యక్రమం సందర్భంగా అధికారులు, గీత కార్మికులు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.



## ముస్సిపల్‌లో విలీనమైన గ్రామాలలో

# ఉపాధి హామీ పనులను పునర్ ప్రారంభించాలి

- పనులు లేక ఇబ్బందులకు గురవుతున్న పేదలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన రకంగా పట్టణాల్లో ఉపాధి పనులను ప్రారంభించాలి
- సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్





**జహీరాబాద్, ఆగస్టు 25(ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపల్ లో విలీనం చేసిన గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేయించాలని, వ్యవసాయ పొలాల్లో, ఇతర పనులు లేక పేద ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవు తున్నారని, పేదలకు ఉపాధి పనులు లేక పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ఆర్థికంగా బలహీన పడుతున్నారని, తక్షణమే విలీన గ్రామాల్లో కూడా ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, 2023 లో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో కూడా ఉపాధి పనులను చేపడుతామన్న హామీని అమలు చేయాలని సిపిఎం జహీరాబాద్ ఏరియాకమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జహీరాబాద్ మున్సిపల్ పరిధి లోని 7వ వార్డు నెంబర్ వార్డు హోతి (కే)లో పలువురు కూలీలు, పేదలతో మాట్లాడిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ బలవంతంగా మున్సిపల్ లో విలీనం చేయడమే కాకుండా పేదలకు ఎంత గానో ఉపయోగపడే ఉపాధి హామీ పనులను నిలిపివేయడం, దానికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి పనులు చూపకపోవడం పేద ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్థికంగా ఇబ్బంది పడుతూ విద్య వైద్య సౌకర్యాలకు నోచుకోవడం లేదని దినదిన గండంగా గడపాల్సి వస్తుందని అన్నారు. ఇటు వ్యవసాయంలో అటు ఇతర పనులు దొరకక ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు ప్రభుత్వం తక్షణమే 2023 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో ఉపాధి పనులను అమలు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని పునర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహేశ్వర్ గ్రామస్తులు శ్రీనివాస్, విశ్వనాథ్, సత్తెమ్మ, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి: హరీష్ రావు

**అందోల్, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్ మటం బిక్షపతితో కలిసి అశోక్ గౌడ్ హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హరీష్ రావు అశోక్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, మరికొంతకాలం ఓపికతో పనిచేస్తే మంచి రోజులు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్‌రావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మధు, మాజీ వార్డు సభ్యుడు మహేందర్ గౌడ్, నాయకులు లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# కొండాపూర్ పీహెచ్‌సీలో అలా వస్తారు.. ఇలా వెళ్తారు!

- స్టాఫ్ నర్స్ పనితీరుపై తీవ్ర విమర్శలు
- నెలలో రెండు మూడు రోజులే విధులా?
- విధులకు హాజరుపై రికార్డుల్లో సంతకాలపై అనుమానాలు.. రోగులతో దురుసు ప్రవర్తనపై ఫిర్యాదులు..

**కొండాపూర్ ప్రజాజ్యోతి** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ, కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ స్టాఫ్ నర్స్ పనితీరుపై వస్తున్న ఆరోపణలు విమర్శలకు తావిస్తున్నాయి. దూర ప్రాంతం నుంచి విధులకు వస్తున్న సదరు స్టాఫ్ నర్స్ నెలలో రెండు మూడు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ కొంతమంది రోగులు వాపోతున్నట్లు సమాచారం. నిర్దేశిత సమయానికి విధులకు హాజరు కాకపోయినా, నిత్యం విధులకు హాజరవుతున్నట్లుగా రికార్డుల్లో సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో స్టాఫ్ నర్స్ ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి పీహెచ్‌సీలో నెలకొన్నట్లు రోగులు, స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నెలలో రెండు మూడు రోజులే విధులా?**

విధులకు క్రమం తప్పకుండా హాజరు కావాల్సిన సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉన్నప్పటికీ, ఇలాంటి ఆరోపణలు రావడం అధికారుల పర్యవేక్షణ తీరుపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఉన్నతాధికారుల అండదండలతోనే ఈ వ్యవహారం కొనసాగుతోందా? అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.




**జిల్లా వైద్యాధికారికి నివేదిక**

ఈ వ్యవహారంపై కొండాపూర్ మండల వైద్యాధికారి అర్చనను వివరణ కోరగా, తాను ఇటీవలే బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ పనితీరుకు సంబంధించిన విషయం ఇటీవలే తన దృష్టికి వచ్చిందని, సదరు స్టాఫ్ నర్స్ ఆసిఫాబాద్ నుంచి విధులకు హాజరవుతున్నారని చెప్పారు. ఈ వ్యవహారంపై జిల్లా వైద్యాధికారికి కూడా నివేదిక పంపినట్లు ఆమె వెల్లడించారు.

**విధులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎప్పుడు?**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు అత్యంత కీలకమైన వైద్య కేంద్రాలు. ఇలాంటి చోట సిబ్బంది హాజరు, విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. స్టాఫ్ నర్స్‌పై వస్తున్న ఆరోపణలపై హాజరు రిజిస్టర్లు, బయోమెట్రిక్ వివరాలు, విధుల షెడ్యూల్, రోగుల ఫిర్యాదులను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వాస్తవాలను ప్రజలకు వెల్లడించి అనుమానాలకు తెరదించాలని స్థానికులు కోరుతున్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో హరితహారం చెట్లు 50కి పైగా చెట్లు తొలగింపు..

- విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్నాయనే సర్పంచ్ చెట్ల తొలగింపు..
- అధికారుల అనుమతి లేకుండానే చెట్ల నరికివేత జరిగిందా?
- ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ పై గ్రామస్తుల అనుమానాలు.

**కొండాపూర్ ప్రజాజ్యోతి** కొండాపూర్ మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నాటిన పచ్చని చెట్లకు రక్షణ కల్పించాల్సిన సమయంలో, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 50కి పైగా విలువైన చెట్లు తొలగించారనే ఆరోపణలు మన్నన్‌పల్లి గ్రామంలో తీవ్ర చర్చకు దారితీశాయి. విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో సర్పంచ్ చెట్లను తొలగించారని గ్రామస్తులు ఆరోపిస్తుండగా, చెట్ల తొలగింపునకు అధికారిక అనుమతులు ఉన్నాయా? సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలించాల్సిన టెక్నికల్ అసిస్టెంట్ విధుల నిర్వహణపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారి అమావాస్య--పున్నమి మాదిరిగా అప్పుడప్పుడు మాత్రమే గ్రామానికి వస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అదేవిధంగా మండలంలోని దూర ప్రాంత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఏపీఓ కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడంలో విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు సమయానికి పరిశీలించి ఉంటే, సర్పంచ్ ఆధ్వర్యంలో హరితహారం ద్వారా పెంచిన పెద్ద చెట్లను ఇంత భారీగా తొలగించే పరిస్థితి వచ్చేదా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**సర్పంచ్ పాత్రపై విచారణకు డిమాండ్**

హరితహారం చెట్ల పెంపకం, సంరక్షణకు సంబంధించి బాధ్యత వహించాల్సిన గ్రామ పంచాయతీ, సర్పంచ్ చెట్ల తొలగింపు సమయంలో తీసుకున్న నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. 50కి పైగా చెట్లు తొలగించారనే ఆరోపణలు నిజమైతే, వాటిని తొలగించేందుకు సర్పంచ్‌కు అధికారిక అనుమతులు ఉన్నాయా? ఉన్నట్లయితే ఎవరు ఇచ్చారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ వైర్లకు చెట్లు అడ్డుగా ఉంటే వాటిని పూర్తిగా తొలగించకుండా కొమ్మల కత్తిరింపు, ప్రత్యామ్నాయ మార్గాలు, విద్యుత్ భద్రత చర్యలు వంటి పరిష్కారాలను ఎందుకు చేపట్టలేదని వారు ప్రశ్నిస్తున్నారు. హరితహారం పేరుతో నాటిన చెట్లను పెంచి పెద్దవి చేసిన తర్వాత సర్పంచ్ ఆధ్వర్యంలో తొలగించడం వల్ల ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ లక్ష్యానికే విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

మన్నన్‌పల్లి గ్రామంలో తొలగించిన చెట్ల సంఖ్య, వాటి వివరాలు, తొలగింపునకు సంబంధించిన అనుమతులు, సర్పంచ్ తీసుకున్న నిర్ణయం, విద్యుత్ శాఖ అధికారుల సూచనలు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. హరితహారం చెట్లను సంరక్షించాల్సిన సమయంలో సర్పంచ్ ఆధ్వర్యంలోనే ఈ పరిస్థితి ఏర్పడిందా? లేక నిబంధనలకు విరుద్ధంగా చెట్ల తొలగింపునకు మరెవరైనా సహకరించారా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది. ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పెంచిన హరితహారం చెట్లను ధ్వంసం చేసిన ఘటనపై నిజానిజాలను వెలికితీసి, సర్పంచ్‌తో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మన్నన్‌పల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# మిరుదొడ్డి బాలికల గురుకుల హాస్టల్‌లో విషాదం

★ మూడంతస్తుల నుండి దూకిన 7వ తరగతి బాలిక

**మిరుదొడ్డి, ఆగష్టు 25, (ప్రజాజ్యోతి ):** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి బాలికల గురుకుల హాస్టల్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఉదయం స్నానానికి వెళ్లిన సమయంలో ఓ బాలిక మూడంతస్తుల భవనం పై నుండి దూకింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడింది. బాలిక భూంపల్లి గ్రామానికి చెందిన ఏడో తరగతి విద్యార్థినిగా గుర్తించారు. ఈనెల 17వ తేదీనే ఏడో తరగతిలో





చేరేందుకు హాస్టల్ లో ప్రవేశం పొందినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. బాలిక దూకిన వెంటనే గమనించిన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్రమత్తమయ్యారు. 108 అంబులెన్స్ సహాయంతో బాలికను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. హాస్టల్ లో చదవడం ఇష్టం లేకనే బాలిక ఈ నిర్ణయం తీసుకుందా అనే కోణంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అసలు కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనతో మిగతా విద్యార్థులు, తల్లిదండ్రులు ఉలిక్కిపడ్డారు. హాస్టల్ వద్దకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు చేరుకుంటున్నారు.

# గోవర్ధనగిరి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**తొగుట, ఆగష్టు 25 (ప్రజాజ్యోతి):** తొగుట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం ఉప సర్పంచ్ తోయేటి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కేవలం కాగితం కాదని పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని, నీరు పేదల ఆకలితీర్చే భరోసా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లో ఏ ఒక్కరు పస్తులు వుండవద్దనే దృఢ సంకల్పంతోనే సన్నబియ్యం పంపిణీ చేపట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జీపివో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు గడ్డం యదగిరి, మండల మనిషా, తోయేటి రేణుక, ఉప్పరి పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల



కనకయ్య, అయ్యవారి పరమేశ్వర్, దుబ్బాక రాజు, తోయేటి వెంకటేష్, ఉప్పరి నరేష్, తోయేటి భాస్కర్, మేడబోయిన స్వామి, గొడుగు అజేయ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం కోసం స్కూల్ బ్యాగుల పంపిణీ

**మిరుదొడ్డి, ఆగష్టు 25, (ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని ధర్మారం గ్రామంలోని స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సామాజిక సమరసత, విద్యార్థి వ్యక్తిత్వ వికాసం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసాద్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్వామి వివేకానంద, డా. బి.ఆర్. అంబేద్కర్, డా. ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను, వారి జీవితాల్లో పాటించిన మంచి బుద్ధులను వివరించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ సాయిరాం విద్యార్థులను ఉద్దేశించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి



సంవత్సరం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం పట్ల ధర్మారం గ్రామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత సభ్యులు రమేష్, తిమ్మాపూర్, హబ్సిపూర్, పెద్దగుండవెల్లి, దుంపలపల్లి ఉపాధ్యాయులు లక్ష్మీ , రవీందర్, యాదగిరితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం గంగాధర్, రాజు, కవిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెట్లతోనే సంపూర్ణ ఆరోగ్యం

★ సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతిరెడ్డి

**చిన్నకోదూరు, ఆగస్టు25, (ప్రజాజ్యోతి):-** పల్లె పచ్చగా ఉంటేనే ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మెట్టుపల్లి సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతిరెడ్డి అన్నారు. వనమహోత్సవం సందర్భంగా మెట్టుపల్లి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడే బాధ్యత గ్రామస్తులందరి పై ఉ





ందన్నారు. చెట్లు పుష్కలంగా ఉంటేనే వాతావరణ సమతుల్యతను కాపాడటంతోపాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేందుకు మొక్కల పెంపకం ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


### 1వ ప్రపంచ ఓపెన్ టెక్వాండో ఛాంపియన్ షిప్‌లో

# గోల్డ్ మెడల్ సాధించిన ఎవీ విద్యార్థి ప్రశాంత్

★ అభినందించిన చైర్మన్ యాకయ్య

**ములుగు, ఆగస్టు25 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఈనెల 21,22,23 తేదీలలో నిర్వహించిన 1వ ప్రపంచ ఓపెన్ టెక్వాండో ఛాంపియన్షిప్ నిర్వహించగా 22 దేశాలకు చెందిన 1208 క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో సిద్దిపేట జిల్లా ములుగు మండలం ఆర్వీఎం ఎంబిబిఎస్ విద్యార్థి బి ప్రశాంత్ సీనియర్ కేటగిరి టెక్వాండో75 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా, సీనియర్ కేటగిరి స్పీడ్ పంచ్ ఈవెంట్ లో రజత



పతకం గెలుచుకున్నాడు. క్రీడల్లో ప్రశాంత్ పట్టుదల, కఠోరమైన శిక్షణ,స్వీయ క్రమశిక్షణ,నిబద్ధతకు ప్రతిబింబంగా నిలిచి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ విజయం వెనుక ఉపాధ్యాయుల కఠోర శిక్షణ, తోటి విద్యార్థుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల ప్రోత్బలం, ఆర్వీఎం ఆసుపత్రి, పరిశోధనా సంస్థ అపారమైన కృషికి ఈ విజయమని ఈ విజయం ఆర్వీఎం సంస్థకు ఎంతో గర్వకారణమని చైర్మన్ యాకయ్య కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో ప్రశాంతును ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రశాంత్ ఆత్మవిశ్వాసం, పట్టుదల తో అంతర్జాతీయ స్థాయిలో మరెన్నో పథకాలను సాధించి దేశానికి,రాష్ట్రానికి,తల్లితండ్రులతోపాటు ఆర్వీఎం కళాశాల మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్ర, డైరెక్టర్ డా,గోపికృష్ణ,డీన్ శ్రావణ్ కుమార్,సీఈవో శ్రీనివాస్,పిడి వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# మానవాళి మనుగడకు చెట్లే ఆదారం

★ ఎంపిడిఓ పివి నర్సింహారెడ్డి ★ వెంకట్రావుపేట, లింగంపేట, చందపూర్ గ్రామాల్లో వనమహోత్సవం

**తొగుట, ఆగష్టు 25 (ప్రజాజ్యోతి):** మానవాళి మనుగడకు చెట్లే ఆధారమని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని తొగుట ఎంపిడిఓ పి.వి నర్సింహారెడ్డి సూచించారు. వన మహోత్సవం లో భాగంగా మంగళవారం వెంకట్రావుపేట, లింగంపేట, చందాపూర్ గ్రామాల్లో చెట్లు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పి.వి నర్సింహారెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లతోనే పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. తొగుట మండలం వెంకట్రావుపేటలోని ఎల్లమ్మ దేవాలయ పరిసరాల్లో నిర్వహించిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.వి నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్‌తో కలిసి ఈత మొక్కలు నాటారు. వెంకట్రావుపేటలో ఇప్పటికే వందల సంఖ్యలో ఈత మొక్కలు నాటారని, నాటిన మొక్కలను సంరక్షిస్తూ, వాటి పెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని కోరారు. మిరుదొడ్డి ఎక్సైజ్ ఎస్సై సరిత మాట్లాడుతూ పచ్చని చెట్లతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్ మాట్లాడుతూ అటవీ సంపద క్షీణించడం వల్లే కరువు, కాటకాలు ఏర్పడుతున్నాయని, చెట్లను విరివిగా పెంచడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వెంకట్రావుపేట గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.ఓ నర్సింహారెడ్డి, ఎంపీఓ విష్ణు, టి.ఏ తిరుపతి రెడ్డి, కార్యదర్శి సుతారి రవీందర్, ఉపసర్పంచ్ లచోళ్ల లింగం, వార్డు సభ్యుడు మిద్దె శ్రీనివాస్, నాయకులు పిట్ల వెంకటయ్య, సుతారి రాములు, రాంబాబు, గౌడ సంఘం సభ్యులు, సి.ఏ బుజ్జి,





అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. లింగంపేట గ్రామంలో లింగంపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్పంచ్ గొడుగు జయమ్మ నర్సింలు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో చెట్లను నాటారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా చెట్లను నాటి పర్యావరణ కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. అటవీ సంపద రోజు రోజుకు క్షీణించి కాలుష్యం పెరిగిపోతుందని, ప్రజలు ఆరోగ్యంగా జీవించాలంటే చెట్లు నాటడం ఎంతో ముఖ్యమన్నారు. అదేవిదంగా డ్రై డే లో భాగంగా నీరు నిలువ ఉన్న ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సమైక్య సభ్యురాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామస్తులు పాల్గొన్నారు. చందాపూర్ గ్రామంలో చందాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్పంచ్ చందా లావణ్య స్వామి ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద సంఖ్యలో చెట్లను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా చెట్లను నాటి పర్యావరణ కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, పట్టణాలు, పల్లెలు అని తేడా లేకుండా కాలుష్యం పెరిగిపోతుందని, చెట్లు కొట్టివేయడం వల్ల వర్షాలు సంవృద్ధిగా కురవక భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని,



కరువు కాటకాలతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రతి వ్యక్తి తనవంతు బాధ్యతగా చెట్లు నాటడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్లు కవిత, సిఏ స్వర్ణలత, మహిళా సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

★ తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి ★ తుక్కాపూర్ గ్రామంలో ఘనంగా వనమహోత్సవం

**తొగుట, ఆగష్టు 25 (ప్రజాజ్యోతి):** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తుక్కాపూర్ గ్రామంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ శ్రీమతి చిక్కుడు కళావతి స్వామి ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం జరిగిందని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటిని నిరంతరం సంరక్షించి ఏపుగా పెంచినప్పుడే వన



మహోత్సవ కార్యక్రమానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో చెట్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, చెట్ల వల్ల స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం లభించడంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు కూడా ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, రహదారుల వెంట మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని కోరారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో పెద్ద సంఖ్యలో మొక్కలను నాటి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. మొక్కలు నాటడం ద్వారా గ్రామాన్ని పచ్చదనంతో నింపడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, వార్డు మెంబర్ గొడుగు శ్రీశైలం ముదిరాజ్, కారోబార్ పుల్లెంగల యాదగిరి ముదిరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం యాదగిరి గౌడ్, అంగన్వాడి టీచర్ గజ్జల రేఖ, ఆశా వర్కర్ చిక్కుడు స్వరూప, గ్రామస్తులు, యువత పాల్గొని వనమహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీల సాధనకు రాస్తారోకో

★ ప్రభుత్వ హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్

★ లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిక

**మిరుదొడ్డి, ఆగష్టు 25, (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మిరుదొడ్డి ఉమ్మడి మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కొద్దిసేపు ప్రధాన రహదారిపై బైఠాయించి తమ ఆందోళనను వ్యక్తం చేశారు. దీంతో కార్యాలయం పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో అనేక త్యాగాలు చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పలు హామీలు ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన



వారిని ప్రభుత్వం విస్మరించడం సరికాదని అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని కోరారు. ఉద్యమకారుల రాస్తారోకో విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం ఉద్యమకారులు తహసీల్దార్ కార్యాలయంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి ఉమ్మడి మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు సుకూరి లింగం, వల్లాల సత్యనారాయణ, కాలేరు శ్రీనివాస్, రమేష్, స్వామి,కొల్ల విజయకుమార్, నదిని, శ్రీనివాస్, మల్లయ్య, స్వామి, భూమరాజయ్య, యాదగిరి, ఎల్లం, శ్రీనివాస్, ప్రతాప్‌తో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.


# ఉద్యాన విద్యార్థుల నిరసన

★ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టే బీఎస్సి ఆనర్స్ కోర్సు రద్దు చేయాలి,

★ ఉద్యాన కోర్సును వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టడం ఏంటి

★ మంత్రి తుమ్మల తీరుతో భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది ★ తహసిల్దార్, ఎస్సై జోక్యంతో ధర్నా విరమించిన విద్యార్థులు.





**ములుగు,ఆగస్టు25(ప్రజాజ్యోతి)** ఖమ్మం జిల్లా అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ (ఆనర్స్) ఉద్యాన కోర్సును ప్రవేశపెట్టి ఈనెల 27న కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థుల నియామకాలను చేపట్టడాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ పీజీ విద్యార్థులు వ్యతిరేకిస్తూ మంగళవారం ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రధాన గేటు ముందు బైఠాయించి ధర్నా నిర్వహించి ఉపాధ్యాయులను,సిబ్బందిని లోపలికి వెళ్లకుండా,విధులు నిర్వహించకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టే బిఎస్సి (ఆనర్స్) ఉద్యాన కోర్సు ను వెంటనే రద్దు చేయాలని,గత నెల రోజుల క్రితం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వ్యవసాయ,సహకార శాఖ ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్ లను హైదరాబాదులోని వేరువేరుగా వారి నివాసాలలో కలిసి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఉన్నందున ఈ కోర్సులను వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రవేశ పెట్టడం వల్ల విద్యార్థులలో తీవ్ర అయోమయం పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్రంలో ఒకే కోర్సును రెండు వేరువేరు విశ్వ విద్యాలయాల్లో ప్రవేశం పెట్టడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని,శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో సరిపడ అధ్యాపకులను,సిబ్బందిని నియమించి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరినట్లు,దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని విద్యార్థులు చెప్పారు. ఆరోజు సానుకూలంగా స్పందించి ఈనెల 27 వ తేదీన విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడానికి సిద్ధం కావడం తో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రధాన గేటు ముందు ధర్నా చేస్తున్నట్టు విద్యార్థులు తెలిపారు. రాష్ట్ర ఉద్యాన శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యాన అధికారులు,ఉద్యాన విస్తరణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యాన విశ్వవిద్యాలయంలో కొత్త నియామకాలు చేపట్టకుండా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ ఆనర్స్ ఉద్యాన కోర్సుల ప్రవేశానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమన్నారు. ఉద్యానరంగంలో విస్తరిస్తున్న అవసరాలకు అనుగుణంగా నిపుణులైన ఉద్యాన శాఖ అధికారులను నియమించి ఉద్యాన విద్యార్థులకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మా జీవితాలతో చెలగాటం ఆడడమేనని,ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదువుతున్న మా జీవితాలను ప్రస్తుతార్ధకంగా మార్చడం ప్రభుత్వానికి తగదన్నారు. ఇప్పటికైనా ఆలోచించి మా జీవితాలతో చెలగాటమాడకుండా ఆ నియామకాలం రద్దు చేస్తూ మాకు మంచి భవిష్యత్తు కల్పిస్తారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ రవీందర్ రెడ్డి,ఎస్ఐ రఘుపతి విశ్వవిద్యాలయం వద్దకు చేరుకొని విద్యార్థుల తో మాట్లాడి నచ్చజెప్పి ధర్నాను విరివింపజేశారు.

## హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించి, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం వికారాబాద్ ఎల్లమ్మగుడి ఆవరణలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అటవీ శాఖ అధికారులు రత్నాకర్ జహోర్, విశాల్ బట్టు తదితరులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రజలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల భాగస్వామ్యంతో హరితహారాన్ని విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం, వాటి పెరుగుదలను పర్యవేక్షించడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. హరితహారంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అటవీ సంరక్షణాధికారి (అభివృద్ధి) మరియు డైరెక్టర్ జనరల్, డాక్టర్ రత్నాకర్ జౌహరి, జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా, జిల్లా అటవి శాఖ అధికారి విశాల్ బత్తుల, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, 23 వ వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పక్షాన నిలిచినందుకు అక్రమ కేసులా?


**– జీవో 97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యార్థుల భవితకు భరోసా ఇవ్వాలి**
**– బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై పెట్టిన కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలి**
**– బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి**



**కొత్తూరు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) :** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చేలా ఉన్న 'జీవో 97'ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తున్న నాయకులపై ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల హక్కుల కోసం గళమెత్తినందుకు బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పై కక్షసాధింపు చర్యల్లో భాగంగా పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే, బేషరతుగా ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడే గొంతులను అక్రమ కేసులతో అణచివేయలేరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవితకు స్పష్టమైన భరోసా కల్పించేంత వరకు బీజేపీ వారి పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి బీజేపీ కొదుర్గు మండల అధ్యక్షుడు, కంచుకోట మహేష్ బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు, గంగాధర్ హాజిపల్లి గ్రామ ఉపసర్పంచ్, కృష్ణ యాదవ్, హనుమంత్ బీజేపీ నాయకులు, మహేష్ శివ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సాగుతోనే అధిక దిగుబడులు

**వరి, కంది పంటల్లో సస్యరక్షణపై క్షేత్రస్థాయి ప్రదర్శనలు**







**చేవెళ్ల, ఆగస్టు 25(ప్రజా జ్యోతి) :** శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబిస్తూ పంటలకు సమతుల్య పోషకాలు అందించి, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు బి. సురేష్‌బాబు సూచించారు. రైతులకు సస్యరక్షణ, పోషక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఆత్మ--చేవెళ్ల సౌజన్యంతో ఆయన ఆధ్వర్యంలో చేవెళ్ల మండలంలోని ఆలూరు, చేవెళ్ల, మల్కాపూర్ గ్రామాల్లో వరి, కంది పంటల్లో క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పొలాల్లో పంటలను పరిశీలిస్తూ తెగుళ్లు వ్యాధుల నివారణ, సమగ్ర సస్యరక్షణ, పోషక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. సాంప్రదాయ పద్ధతులతో పాటు శాస్త్రీయ సాగు విధానాలను పాటించాలని సూచించారు. నేల స్వభావాన్ని బట్టి ఎరువులను వినియోగిస్తూ పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించాలని తెలిపారు. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా తెగుళ్లు, వ్యాధుల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చని ఏ ఓ శంకర్ లాల్ పేర్కొన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు పి. బాలకోటేశ్వరరావు, వి.మౌనిక, ఎం. ప్రతిభ, ఎ. గాయత్రి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ ప్రారంభం

**– నోటీసు వచ్చినా ఆందోళన అవసరం లేదు**
**– ధ్రువపత్రాలతో విచారణకు రావాలి: కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ**



**పరిగి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళ వారం ప్రారంభించారు. ఇందులో భాగంగా పరిగి మున్సిపాలిటీ 13వ వార్డులో పలువురు ఓటర్లకు నోటీసులు అందజేశారు.

ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ, నోటీసులు అందుకున్న ఓటర్లకు ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఎన్నికల అధికారులు విచారణ (హియరింగ్) నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్ణీత తేదీ, సమయంలో ఓటర్లు ఈఆర్వో, ఏఈఆర్వోల ఎదుట సంబంధిత ధ్రువపత్రాలతో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

ఆధార్ కార్డు, చిరునామా, వయస్సు నిర్ధారణకు సంబంధించిన పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. నోటీసు అందిందనే కారణంతో ఓటు తొలగిపోతుందనే అపోహలకు తావులేదని, అధికారులు స్పష్టమైన వివరణ ఇస్తున్నారని అన్నారు. సరైన పత్రాలతో విచారణకు హాజరై తమ వివరాలను ధ్రువీకరించుకోవడం ద్వారా ఓటరు జాబితాలో పేరును కొనసాగించుకోవచ్చని కౌన్సిలర్ తెలిపారు. ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందకుండా ఎన్నికల అధికారులకు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో బిఎల్ఏ మహేందర్, సయ్యద్ చాంద్, యూసుఫ్ వుద్దీన్, రఫీ, అంజద్, మెహెబూబ్, కృష్ణ కాలనీవాసులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 27న రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ మహాసభ విజయవంతం చేద్దాం..

**హైదరాబాద్‌లో జరిగే మహాసభకు భారీగా తరలిరావాలని పాత్లావత్ గట్ట్యా నాయక్ పిలుపు**



**పరిగి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 27న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రీయ ముస్లిం మోర్చా (ఆర్ఎంఎం) 5వ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ పిలుపునిచ్చారు.

మంగళవారం నిర్వహించిన ఆర్ఎంఎం జాతీయ మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని మూలనివాసి డిఎన్ఏ అందరిత సోదరులైన ముస్లిం సోదరుల పై గోహత్య పేరుతో, మతం పేరుతో ఎస్సీ ఎస్టి ఓబీసీ మైనార్టీ సోదరుల పై దాడులు జరుగుతున్నాయవని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, జనాభా ప్రాతిపదికన వాటా కల్పన, ఓబీసీలకు కులాధారిత జనగణన నిర్వహించి తగిన హక్కులు కల్పించాలనే లక్ష్యాలతో ఈ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ ఇన్‌చార్జి చాంద్ మహమ్మద్, జాతీయ అధ్యక్షులు ఇంజినీర్ మక్సూద్ సాహెబ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమ్మద్ ఫైమొద్దీన్, బీఎంపీ పార్టీ జాతీయ అధ్యక్షులు దాస్‌రాం నాయక్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు హరి నాయక్, లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా మొక్క.. పచ్చని చేవెళ్లే లక్ష్యం







**– ఇంటింటికీ మొక్కల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్**
**– పచ్చదనమే ప్రగతికి బాట.. ప్రజల భాగస్వామ్యంతోనే హరిత చేవెళ్ల సాధ్యం**
**– ప్రభుత్వ కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన చైర్మన్, కౌన్సిలర్లు అధికారులు**

**చేవెళ్ల ఆగస్టు 25(ప్రజా జ్యోతి) :** "ప్రతి ఇంటా ఒక మొక్క. ప్రతి కుటుంబం పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి" అనే సందేశంతో చేవెళ్ల పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణాన్ని పచ్చదనంతో నింపడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఇంటింటికీ మొక్కల పంపిణీ చేపట్టారు.

**ఇంటింటికీ వెళ్లి మొక్కల పంపిణీ :** మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు మొక్కలను అందజేశారు. మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం ఇందులో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "మొక్క నాటడం ఒక మంచి ఆరంభం.. దానిని సంరక్షించడం మన బాధ్యత" అని పేర్కొంటూ, నాటిన ప్రతి మొక్కను చిన్నారుల్లా ప్రేమతో పెంచాలని సూచించారు. చేవెళ్ల పట్టణాన్ని పచ్చగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు.

**మొక్క నాటడమే కాదు.. సంరక్షణే ముఖ్యం :** అనంతరం చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ డా. కాంచన లత సబ్‌ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావుతో కలిసి చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పట్టణంలోని ఖాళీ ప్రదేశాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా చేవెళ్లను హరిత పట్టణంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్, గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, బండారి శైలజ బక్కారెడ్డి మాధవి, కుర్వ మంగమ్మ, కరికే మీనాక్షి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు చాన్ పాషా, కరికే సత్యనారాయణ, యాదిరెడ్డి, చేవెళ్ల ఏఈ సాహితి, ఖదీర్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది మహిళా సంఘాల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## వన్ వార్డ్ ఎవరీ డే మదీన్‌గూడ, హాఫీజ్‌పేట్ వార్డుల్లో పౌర సమస్యల సమీక్ష



ఎమ్మెల్యే గాంధీ, సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి.సృజన



**శేరిలింగంపల్లి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్,ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్, మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి జోన్,మియాపూర్ సర్కిల్ పరిధిలోని మదీన్‌గూడ హాఫీజ్‌పేట్ వార్డులను సందర్శించి, ఆర్ డబ్ల్యూ ఏ ప్రతినిధులు స్థానిక ప్రజలతో సమావేశమై పౌర సమస్యలు, స్థానిక అవసరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రజలు సీసీ, బీటీ రోడ్ల అవసరం,రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ, యుజిడి, స్టార్మ్ వాటర్ సమస్యలు, నీటి నిల్వ సమస్యలు,వీధి దీపాలు మరియు విద్యుత్ పనులు,పార్కుల అభివృద్ధి మరియు ప్రజా సౌకర్యాలు, ట్రాఫిక్, పాదచారుల రాకపోకలు, ఆక్రమణలు, అక్రమంగా వ్యర్థాలను వేయడం, అలాగే కమ్యూనిటీ హాల్, శ్మశాన వాటికకు సంబంధించిన పనులు వంటి అంశాలను ప్రస్తావించారు.ప్రజలు లేవనెత్తిన సమస్యలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ,గుర్తించిన పనులను ప్రాధాన్యతతో చేపట్టి, సకాలంలో చర్యలు, తదుపరి చర్యలు ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, వార్డు స్థాయి పౌర సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.

## డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలి

**– ఎస్సీ, ఎస్టీల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం – చేవెళ్ల కెవిఆర్ గ్రౌండ్ నుంచే ప్రభుత్వానికి ప్రజా సంక్షేమ సంఘం డిమాండ్**



**చేవెళ్ల, ఆగస్టు 25(ప్రజా జ్యోతి) :** ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు డిమాండ్ చేశారు. డిక్లరేషన్ ప్రకటించిన చేవెళ్ల కె.వి.ఆర్ గ్రౌండ్ నుంచే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. హామీలను ప్రకటనలకే పరిమితం చేయకుండా కాలపరిమితితో కూడిన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అన్నారు. అంబేద్కర్ అభయహస్తం హామీని అమలు చేసి అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లను బలోపేతం చేసి యువత, మహిళలు, నిరుద్యోగులు, చిన్న వ్యాపారులకు రుణాలు, శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన గూడాలు, తండాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, డ్రైనేజీ, రవాణా వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉన్నత, వృత్తి విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన అవకాశాలు కల్పించి యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుని ఆక్రమణలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

చేవెళ్ల మైదానంలో ప్రకటించిన డిక్లరేషన్ ఆశయాలను ప్రభుత్వం గౌరవించి హామీలన్నింటినీ సంపూర్ణంగా అమలు చేయాలని ఆంజనేయులు కోరారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రజా సంక్షేమ సంఘం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏర్పుల మల్లేష్ సామాజికవేత్త సామ జైపాల్ రెడ్డి, ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, కార్యదర్శి చొక్కంపేట చంద్రశేఖర్, నాయకులు షాబాద్ ప్రవీణ్, యువ నాయకులు శేఖర్, మహేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బేగరి మహేష్, ప్రజా సంఘాల నాయకులు దేశమల్ల కృష్ణ, ఆలూరు రాజు, తలారి శ్రీనివాస్, కు బురాన్ నరేష్, తాళ్లపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 13 వార్డులో నీటి సమస్యకు పరిష్కారం

**– పలు కాలనీలలో గడ్డి మందు పిచికారీతో ప్రజలకు ఊరట**
**– కౌన్సిలర్ సమీనా మీర్ తాహెర్ అలీ చొరవతో బోరు మోటారు మరమ్మతు, దోమల నివారణ చర్యలు**



**పరిగి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఖాన్ కాలనీ వాసులకు నీటి సరఫరా చేసే బోరు మోటారు గత రెండు రోజులుగా చెడిపోవడంతో నీటి సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని స్థానికులు మున్సిపల్ కౌన్సిలర్ సమీనా మీర్ తాహెర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి బోరును పరిశీలించగా మోటారు బోరు లోపల ఇరుక్కుపోయినట్లు గుర్తించారు.

దీంతో మంగళవారం ట్రాక్టర్ సహాయంతో ఇరుక్కుపోయిన మోటారును పైకి తీసి, కొత్త మోటారును అమర్చారు. అనంతరం నీటి సరఫరాను యథావిధిగా పునరుద్ధరించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా 13వ వార్డులో పిచ్చి మొక్కలు, గడ్డి అధికంగా పెరగడంతో దోమల బెడదతో పాటు విష పురుగుల భయం నెలకొన్నట్లు స్థానికులు తెలియజేయగా, కౌన్సిలర్ సమీనా మీర్ తాహెర్ అలీ మున్సిపల్ చైర్ పర్సన్ ను కోరగా వారి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది గడ్డి మందు పిచికారీ నిర్వహించారు. దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సయ్యద్ చాంద్, సమీర్, యూసుఫుద్దీన్, రఫీ, అస్లాం, అంజాద్, ఇల్యాస్, చోటు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



**పరిగి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రజల కోసం కొత్త చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. కొత్తగా పెన్షన్ పొందాలనుకునే అర్హులైన లబ్ధిదారులు తమ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోపు మున్సిపల్ కార్యాలయంలో నేరుగా సమర్పించాలని సూచించారు.

చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా దరఖాస్తులు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, కమిషనర్ కే. మల్లేష్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## హైకోర్టు స్టే ఆర్డర్‌తో సర్వే నెంబర్ 65లో ఉన్న పార్క్‌పై హెచ్ఎండిఏ వేలానికి బ్రేక్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఉన్న సర్వే నెంబర్ 65లో ఉన్న పార్క్ స్థలాన్ని హెచ్ఎండిఏ అధికారులు వేలం ద్వారా విక్రయించాలి అని తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ మిత్ర హిల్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ సుధాకర రెడ్డి తెలంగాణ హైకోర్టు ని ఆశ్రయించడం జరిగింది. తెలంగాణ హైకోర్టులో దాఖలు అయినా రిట్ పిటిషన్ నెంబర్ 28226/2026 ద్వారా హైకోర్టులో జరిగిన వాద ప్రతివాదనలు తరువాత హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేత విధించడం అయింది. విచారణను 15-09-2026కి వాయిదా వేయడం జరిగింది. దీంతో ఎన్నో రోజులుగ మిత్ర హిల్స్ కాలనీ ప్రజలు చేస్తున్న పోరాటానికి తాత్కాలిక ఊరట లభించింది. మిత్ర హిల్స్ కాలనీ వాసులు సంతోషంతో బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేసారు.

## కొండాపూర్‌లో 5 కేజీల గంజాయి స్వాధీనం





**శేరిలింగంపల్లి ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** కొండపూర్ ప్రాంతంలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపడుతూ ఒరిస్సా ప్రాంతానికి చెందిన ఇద్దరూ లేబర్ వద్ద 5 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో ఉమేష్ కుమార్ (28) కుల్మణి నాయక్ (58) అనే ఇద్దని అరెస్టు చేశారు. గంజాయిని, నిందితదుల్ని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు శేరిలింగంపల్లి ఈఎస్ రాధకృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా **టోల్ ప్లాజా వద్ద తనిఖీల్లో 23 మద్యం బాటిళ్ల స్వాధీనం.. :** గోవా ప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం వస్తుందనే సమాచారం మేరకు శంషాబాద్ టీటీఎఫ్ టీమ్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది కలిసి మాతంగి టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గోవా ప్రాంతానికి చెందిన 23 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం బాటిళ్లను పటాన్ చెరువు ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయండి

## విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)
ప్రతి ఒక్కరూ బాధ్యతగా మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నార్కోటిక్స్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.
ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ తో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తరచుగా హాస్టలను తనిఖీ చేయాలని అధికారులను




ఆదేశించారు. ప్రతి డిపార్ట్మెంట్ షెడ్యూల్ ప్లాన్ చేసుకొని పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో శిబిరాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. పోలీస్ శాఖ తరపున డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తరచుగా హాస్టల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. డీడబ్ల్యూఓ సరస్వతి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో వారానికి మూడుసార్లు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డి అడిక్షన్ సెంటర్ ను తరచుగా సందర్శిస్తూ అక్కడకు వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ , విద్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ఓనం ఉత్సవాలు

కరీంనగర్ టౌన్, ఆగస్టు 25( ప్రజాజ్యోతి )
స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఓనం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.కేరళలో అత్యంత వైభవంగా జరుపుకునే



పండుగల్లో ఓనం ఒకటని, మహాబలి చక్రవర్తి జ్ఞాపకార్థం ఈ పండుగను నిర్వహిస్తారని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఓనం పంటల పండుగగా కూడా ప్రసిద్ధి చెందిందన్నారు. ఇళ్ల ముందు పూలతో పూకలం ఏర్పాటు చేయడం, పడవల పోటీలు నిర్వహించడం ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పండుగల ద్వారా అష్టైశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని, భారతదేశం అనేక రకాల పండుగలకు నిలయమని నిర్వాహకులు అన్నారు. పండుగలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఓనం వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# అనంతరంలో మొక్కలు నాటిన సర్పంచ్ రజిత వెంకటేష్

ఇల్లంతకుంట ఆగస్టు 25(ప్రజా జ్యోతి)
మెగా ప్లాంటేషన్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని



అనంతారం గ్రామంలో మంగళవారం రోజు ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోనెపల్లి లావణ్య వెంకటేశం పంచాయతీ కార్యదర్శి మారుతి ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ ఆశా వర్కర్ అంగన్వాడి టీచర్ సి ఎ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి క్రీడల పోటీలకు ఎంపిక

చొప్పదండి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):
హనుమకొండలో జరిగే 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలకు చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థులు 12 మంది ఎంపికైనట్లు




పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా దత్త, ప్రిన్సిపల్ కే.శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 26, 27 తేదీలలో జావిలైన్ త్రో,లాంగ్ జంప్, హై జంప్ తదితర కేటగిరిలలో ఈ క్రీడలు నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ క్రీడలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# రాకెట్‌బాల్‌లో కోరా హైస్కూల్ బాలికల ఘన విజయం

కరీంనగర్ టౌన్, ఆగస్టు 25( ప్రజాజ్యోతి ) తీగల గుట్టపల్లి లోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాకెట్ బాల్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో కోరా హైస్కూల్ బాలికలు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ ఘన విజయంతో కోరా హైస్కూల్ బాలికలు రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికై, జాతీయస్థాయి రాకెట్ బాల్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా కోరా హైస్కూల్ చైర్మన్ మహిల్‌పాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగాల సంతోష్ రెడ్డి విజేత బాలికలను అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది.డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, శ్రీ వంగాల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థినులు, ఉపాధ్యాయులు, కోచ్‌లను అభినందించారు. విద్యార్థినులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు



ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ స్థాయి రాకెట్‌బాల్ పోటీలలో కూడా కోరా హైస్కూల్ బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు,
తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని, విద్యతో పాటు క్రీడలకు కూడా పాఠశాల యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.
జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కోరా హైస్కూల్ బాలికల విజయంపై పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్‌లో ఎక్స్‌ప్లోరికా విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్,ఆగస్టు 25( ప్రజాజ్యోతి ) : కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్ పరీక్షల్లో జ్యోతినగర్‌లోని ఎక్స్‌ప్లోరికా ప్రీమియం



స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మే 2026లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు విడుదలైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ఘనంగా సత్కరించింది.
ఇంగ్లీష్, గణితం, సైన్స్ విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అంతర్జాతీయ స్థాయిలో సైన్స్‌లో 30వ స్థానం, గణితంలో 32వ స్థానం, ఇంగ్లీష్‌లో 32వ స్థానం సాధించారు. మూడు విభాగాల్లోనూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది.
ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సత్కార కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు విద్యార్థులను అభినందించి, కేంబ్రిడ్జ్ నుంచి అందిన ధృవపత్రాలను వారికి అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు రష్మిత, అనుకర్ రావు, ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, రాకేష్, ప్రాచి, వినోద్ రావు, ప్రిన్సిపాల్ శర్మిష్ఠ విద్యార్థులను అభినందించారు.
కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించారు. తమ పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి సత్కారం పొందడం పట్ల తల్లిదండ్రులు ఆనందం, గర్వం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయానికి పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహం, సహకారాన్ని వారు అభినందించారు.
విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే ఎక్స్‌ప్లోరికా ప్రీమియం స్కూల్ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించింది.

# మొక్కలు నాటాలి..

- పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి...
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గంభీరావుపేట మండలం గోరంటాలలో వన మహోత్సవం

గంభీరావుపేట, ఆగస్టు -25 (ప్రజా జ్యోతి);
పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. అటవీ శాఖ ఆద్వర్యంలో గంభీరావుపేట మండలం గోరంటాలలో మంగళవారం వన మహోత్సవం కింద మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అడవులను అందరూ సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వివరించారు. జిల్లా మొత్తం లక్ష్యం 8,65,200 కాగా, 6,89, 212 మొక్కలు నాటి.. 79.66 శాతం లక్ష్యం పూర్తి చేశామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా రెండు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికి మూడు నుంచి ఐదు మొక్కలు పంపిణీ చేస్తామని, అందరూ నాటి సంరక్షించాలని పిలుపు నిచ్చారు. మునగ మొక్కలు నాటాలని, దీంతో ఆరోగ్య పరంగా ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు. ప్రతి ఇంటికి ఇచ్చిన తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నుంచే చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటంతో పర్యావరణ ఇబ్బందులు వస్తున్నాయని, అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మార్కెట్, షాపుకి వెళ్లినప్పుడు బట్ట సంచితో వెళ్లాలని తెలిపారు. ప్రతి ఇంట్లో, అన్ని ఫంక్షన్లలో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమురిశెట్టి విజయ, సర్పంచ్ లతిక, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఆర్డీఓ





లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

సుల్తానాబాద్: ఆగస్టు 25( ప్రజా జ్యోతి)
రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు ఆధ్వర్యంలో, మున్సిపల్ అధ్యక్షుడు చెల్లించాల్సిన రూ.15 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. బకాయిలు విడుదల చేయకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా పదాధికారులు శనిగరపు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి, కామనే రాజేంద్రప్రసాద్, వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, ఎల్లంకి రాజు, మాట నర్సింగం, చాతరాజు రమేష్, జంగ చక్రధర్‌రెడ్డి, కొమ్ము తిరుపతి యాదవ్, నాగుల మల్యాల తిరుపతి, పర్స సమ్మయ్య, పల్లె ఓదెలు, భూషణవేణి శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, కందునూరి కుమార్, గజబింకర్ పవన్, చిట్టవేణి సదయ్య, భూసారపు సంపత్, గుడ్ల




కూకట్ల నాగరాజు అధ్యక్షతన సుల్తానాబాద్ వైశ్యభవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ప్రభుత్వం వెంకటేష్, నూనె మహేష్‌పటేల్, బుర్ర సతీష్‌గౌడ్, శేఖర్ మాస్టర్, ఆగండ్ల శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, వేల్పుల వెంకటేష్, తోట శ్రీనివాస్, సిలువేరు ఓదెలు, పోచంపల్లి ఈశ్వర్, దేశెట్టి సాయికుమార్, కావేరి లచ్చయ్య, కోయల్కర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల అడుగులు

- ఈ సీజన్లో 1700 ఎకరాల్లో ఆయిల్ పామ్, కూరగాయలు, పూల మొక్కల సాగు
- సత్ఫలితాలు ఇస్తున్న అవగాహన కార్యక్రమాలు
- క్షేత్రస్థాయిలో ప్రతి వారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలన
- ఉత్తమ రైతులకు అభినందనలు

గంభీరావుపేట, ఆగస్ట్ 25(ప్రజా జ్యోతి)
గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో మంగళవారం కలెక్టర్ గరీమ అగ్రవాల్ సందర్శించి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతుల అడుగులు వేస్తున్నారు. దీర్ఘకాలికంగా ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, అలాగే కూరగాయలు, పూల తోటల సాగు చేస్తున్నారు. కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక దృష్టి.. పక్కా కార్యాచరణ సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రతి వారం జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్న రైతులను నేరుగా కలిసి సాగు విధానాలు, పంట దిగుబడి, ఆదాయం తదితర




వివరాలు సేకరిస్తూ.. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.
విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు..
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రణాళిక ప్రకారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పూల మొక్కల సాగుతో లాభాలను వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ.. కరపత్రాలు రైతులకు పంచి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉద్యానవన, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో నిర్వహించారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 420 ఎకరాల్లో రైతులు వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగులోకి మారారు.సంప్రదాయ వరిసాగుకు స్వస్తి పలికి 25 నుంచి ముప్పై ఏండ్ల పాటు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ తోటల సాగు వైపు రైతులు మారారు. ఈ సీజన్లో జిల్లాలో ఇప్పటివరకు 162 మంది రైతులు 420 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశారు. మొదటి మూడు ఏండ్లపాటు అంతర పంటలు సాగు చేసి ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం ఆయిల్ పామ్ ఒక టన్నుకు రూ. 23 వేలపైగా ధర ఉంది. జిల్లాలో సంప్రదాయ వరి సాగుకు స్వస్తి పలుకుతూ.. మిగితా పంటలు సాగు చేస్తున్న ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రతి మంగళవారం క్షేత్రస్థాయిలో కలిసి .. సాగు విధానాలు, దిగుబడి, లాభాలు తదితర అంశాలు తెలుసుకొని.. అభినందిస్తున్నారు.గంభీరావుపేట మండలం గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం తనకు ఉన్న మూడున్నర ఎకరాల నుంచి రెండు ఎకరాలలో జూలైలో బంతి పూల సాగు చేపట్టారు. ఈ పంట నాటిన 60-65 రోజుల నుంచి సెప్టెంబర్ నుండి ప్రారంభమై డిసెంబర్ వరకు కొనసాగుతుంది. ప్రతి 2-3 రోజుల వ్యవధిలో పూల కోత చేయవచ్చు, ఇది 60-75 రోజుల పాటు కొనసాగుతుంది. ఎకరానికి సుమారు 45-50 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. రెండు ఎకరాల సాగుకు గాను రైతు రూ. 50 వేల నుంచి రూ. 60వేల వరకు ఖర్చు చేశారు. ఇందులో ఉద్యాన శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులకు కలిపి 50% రాయితీ లేదా ఎకరానికి రూ. 8వేల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రాయితీ అందనుంది.రైతునుజిల్లా కలెక్టర్ అభినందన..గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం వరి సాగును వదిలి బంతి పూల సాగు చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? పంట ఎన్ని రోజుల్లో చేతికి వస్తుంది? ఎంత ఆదాయం వస్తుంది? అనే వివరాలను రైతు మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. అతడిని శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వరి పంటకు ప్రత్యామ్నాయంగా బంతి పూల సాగు చేయడం అభినందనీయమని కొనియాడారు. మిగితా రైతులు ఆదర్శంగా తీసుకొని తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. పరిశీలనలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలి

- -వివరాలు పక్కాగా నమోదు చేయాలి
- -గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

గంభీరావుపేట, ఆగస్టు -25 (ప్రజా జ్యోతి);
భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి.. అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దు సర్వే పూర్తి అయిందని, ప్రస్తుతం ప్రభుత్వ భూముల





సర్వే కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు.
బోర్ వెల్ రీచార్జ్ పనుల పరిశీలన...
గంభీరావుపేట మండలం గజ సింగవరంలో గ్రామ బోర్ వెల్ వద్ద రీచార్జ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. గ్రామంలో ఉన్న రైతులు, గృహ నిర్మాణదారులు బోర్ వెల్ రీచార్జ్ పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఏడీ సర్వే శ్రీనివాస్, ఎంపీడీఓ రాజేందర్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా
# ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

☆ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

☆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రాధాన్యతా క్రమంలో సివిల్ పనులు చేపట్టాలి

☆ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

☆ వైద్య ఆరోగ్య శాఖలో మౌళిక వసతులు, సివిల్ పనులు, పరికరాలపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌళిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ,ఇంజినీరింగ్ శాఖ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మౌళిక వసతులు, సివిల్ పనులు, వైద్య పరికరాలు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ హబ్‌ల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ప్రస్తుతం చేపడుతున్న సివిల్ పనులు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టాల్సిన సివిల్ పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించాలని అన్నారు. ప్రస్తుతం రోగుల సేవలకు అత్యవసరంగా అవసరమైన సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను అత్యంత సమర్ధవంతంగా,పొదుపుగా వినియోగించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ పనులకు సంబంధించి సుమారు రూ.5.20 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినందున వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఏరియా ఆసుపత్రులకు పరికరాల కొనుగోలుకు నిధులు సత్తుపల్లి, మధిర ఏరియా ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాల కోసం మొదటి దశలో రూ. 30 లక్షల చొప్పున, కల్లూరు సి.హెచ్.సి. కి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య పరికరాల ఎంపికలో ఒకే పరికరంతో ఎక్కువ సంఖ్యలో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉండేలా చూడాలని అన్నారు.పరికరాలకు గ్యారెంటీతో పాటు ప్రాథమిక నిర్వహణ, సర్వీసింగ్‌కు సంబంధించి హామీ ఉండేలా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు.కెనరా బ్యాంకు ద్వారా 10 ఆర్‌ఓ ప్లాంట్లు అందించేందుకు ముందుకు వచ్చినందున వాటిని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు అవసరమైన ఇతర ఆసుపత్రుల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సివిల్ మౌళిక వసతుల అవసరం ఉన్న ఆసుపత్రుల్లో తక్కువ వ్యయంతో, వేగంగా ఏర్పాటు చేయగల ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణా లను అవసరమైన చోట వినియోగించాలని అన్నారు.సివిల్ పనుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు.ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి.ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేరని, వైద్యుల కుర్చీలు ఖాళీగా ఉన్నాయని ఫిర్యాదులు రావడం నివారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వైద్యుడు సమయానికి విధులకు హాజరై, ప్రత్యామ్నాయ షిఫ్ట్ వైద్యుడు వచ్చే వరకు విధుల్లో ఉండాలని సూచించారు. ప్రజలకు వైద్యుడు అందుబాటులో లేరనే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని అన్నారు.అవసరం లేని డిప్యూటేషన్లను నివారించాలని, రోగుల అవసరాలు ఉన్నప్పుడు మాత్రమే డిప్యూటేషన్లు ప్రతిపాదించాలని అన్నారు.డిప్యూటేషన్ల విషయంలో పరిపాలనా అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి సిఫార్సులకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.కొత్త పెన్షన్ల మంజూరుకు అర్హుల వివరాలను వెంటనే పంపాలి.ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నందున, జిల్లాలోని అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరయ్యేలా అవసరమైన సమాచారాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి వెంటనే పంపించాలని సూచించారు. అర్హతల పరిశీలన, అవసరమైన ధృవీకరణ ప్రక్రియను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, ఒక్క అర్హుడూ ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనం నుంచి మినహాయించ బడకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రుల సమస్యలను వెంటనే నివేదించాలి ఆసుపత్రుల్లో ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాత లేదా ఇతర మార్గాల ద్వారా సమస్యలు తనకు తెలిసే పరిస్థితి ఉండకూడదని, క్షేత్రస్థాయి అధికారులు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్థానిక సంస్థల ద్వారా ఆసుపత్రులను శుభ్రపరిచేలా షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఒక వారం ఆసుపత్రులు, మరో వారం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను శుభ్రపరిచే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.అన్ని ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలి.అన్ని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేసి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ల్యాబ్ టెక్నీషియన్ల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు.అవసరమైన చోట తాత్కాలికంగా ఔట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించేందుకు అనుమతి పొందేలా ప్రతిపాదనలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.క్షేత్ర స్థాయిలోని సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం దెబ్బతినే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.24 పి.హెచ్.సి. ల్లో రూ. 520.18 లక్షలతో సివిల్ పనులు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని 24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులను చేపట్టేందుకు సుమారు రూ.520.18 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలను అధికారులు రూపొందించినట్లు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే 2 పి.హెచ్.సిలు, ఒక యు.పి.హెచ్.సి., 7 ఏఏఎం కేంద్రాల్లో ఎన్క్వాస్ ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన పనులను చేపట్టేందుకు రూ.9.918 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పి.హెచ్.సిలకు అవసరమైన వైద్య పరికరాల కోసం రూ. 46.57 లక్షలు, సబ్ సెంటర్లకు అవసరమైన పరికరాల కోసం రూ. 9.42 లక్షల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.197 సబ్ సెంటర్ కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులకు రూ. 2.165 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలపగా,ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరమైన కనీస మౌళిక వసతులు అందుబాటులో ఉండేలా పనులను గుర్తించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.రాజశేఖర్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.వేణుమాధవ్, వైద్య ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్యాధికారులు, ఇంజినీరింగ్ శాఖ, స్థానిక సంస్థలు,సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలి

☆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి – భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కోసం భారీగా నిధులు

☆ ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి

☆ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలపై సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం --పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి,నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూఅధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.భూసేకరణ,ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ,ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ సిఇ వాసంతి, ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలు



**సత్తుపల్లి ఆగస్టు25(ప్రజా జ్యోతి)** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన సత్తుపల్లి పట్టణ శివారు లో మంగళవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శివారు డబల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన ఆకోజు రామకృష్ణ సెంట్రింగ్ రాడ్ బెండింగ్ వర్క్ పని చేస్తూ, జీవనం సాగిస్తూ ఉన్నాడు. మధ్యాహ్న భోజనం అనంతరం సత్తుపల్లి సెంటర్ వైపు వస్తుండగా,సత్తుపల్లి నుంచి అశ్వరావుపేట వైపు వెళుతున్న కారు వేగంగా బలంగా ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ఆకోజు రామకృష్ణ కు తల కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి కి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం సేవల కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై
# ఆటోమేటిక్ కుట్టు మిషన్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

☆ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బీసీ సంక్షేమశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖమ్మం జిల్లాలో ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజక వర్గానికి 1,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లు చొప్పున, ఒక్కో యూనిట్ విలువ 12 వేలు 100 శాతం ఉచిత సబ్సిడీపై అర్హులైన బీసీ మహిళలకు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు.నిరాశ్రయులు,వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, అలాగే మేరా,మేరు కమ్యూనిటీకి చెందిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు,ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం క్రింద అవకాశం ఉంటుందని, కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను **tgobmms.cgg.gov.in** పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు.అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.

# ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీగా నిమ్మటూరి

☆ జిల్లా సమితిలోకి ఐదుగురికి స్థానం



**సత్తుపల్లి ఆగస్టు25 (ప్రజా జ్యోతి)** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) ఖమ్మం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీగా సత్తుపల్లి పట్టణానికి చెందిన నిమ్మటూరి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 23, 24 వ తేదీలలో సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ లో రెండు రోజుల పాటు జరిగిన ఏఐటియుసి జిల్లా 17వ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సంఘటిత, అసంఘటిత రంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు సేవలందిస్తున్నందుకుగాను సత్తుపల్లి నియోజకవర్గానికి, జిల్లా కమిటీలో జిల్లా సమితి సభ్యులుగా గద్దం నరసింహారావు, బుగ్గ సుధాకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నుండి సుధాకర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నుండి కంచి శ్రీనివాసరావుకు నూతన కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా బాధ్యులకు, సీపీఐ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. రామకృష్ణ ఎంపిక పట్ల కార్మిక సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కాగా విద్యార్థి దశ నుండే పోరాట పటిమను అలవర్చుకున్న రామకృష్ణ.. విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలలో పలు పదవులను నిర్వహిస్తూ.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అడుగుజాడల్లో నడుస్తూ, తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా, తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా కార్మిక వర్గానికి సేవలందిస్తున్నారు. ఇంకా ముందు ముందు కూడా మరింత సేవలు అందించి, పార్టీకి,ప్రజలకు గొప్ప పేరు తీసుకొస్తానని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎంపీపీ ఎస్ బండిపాడు కాలనీ
## పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించిన
# కామేపల్లి స్పెషల్ ఆఫీసర్ అజయ్ కుమార్



**కామేపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 25** కామేపల్లి మండలంలోని ఎంపీపీ ఎస్ బండిపాడు కాలనీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. మరియు పాఠశాల కిచెన్ పరిశీలించడం పాఠశాల తరగతి గదులు పాఠశాల ప్రాంగణం మంచినీటి సౌకర్యాలు టాయిలెట్ సౌకర్యము తదితర విషయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. మధ్యాహ్నం భోజనం నాణ్యత పట్ల పిల్లలను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. విద్యార్థులందరికీ ప్లేట్స్ వాటర్ బాటిల్స్ యూనిఫామ్ అందరికీ ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది పిల్లలకి నాణ్యమైన భోజనం అందించుటకు కృషి చేస్తున్న పాఠశాల హెచ్ఎం మురళీధర్ రెడ్డి ఉపాధ్యాయులు చలపతిరావు సిఆర్పి చందులాల్ మరియు భోజన సిబ్బంది లక్ష్మి స్టాప్ అందరినీ అభినందించారు.

## వందే భారత్ జాతీయ
# సమైక్యత అవార్డు గ్రహీతకు సన్మానం

☆ బిటిపిఎస్ కళాకారున్ని సన్మానించిన సీఈ బిచ్చన్న



**మణుగూరు, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇటీవల హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు గ్రహీత సిద్దెల హుస్సేన్ ను భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిచ్చన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా, సామాజిక సేవకర్తగా, బహుజన గీతాల పాటకుడిగా, వందే భారత్, జాతీయ సమైక్య అవార్డు బిటిపిఎస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్ అందుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అదేవిధంగా కళలు, కళాకారులు ఎప్పుడూ సమాజ హితం కోరే విధంగా వారి ఆటపాటలను ప్రజలకు చేరువ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ జాతీయ అధ్యక్షులు వజీర్, రీజినల్ అధ్యక్షులు, వెలదండి ప్రసాద్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, వీరబాబు, నరసింహారావు, కుంజ కృష్ణ, సాంబ, ఆరిఫ్, రత్నాకర్, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్ కప్పల వాగు జలకళ

సిరికొండ ( ప్రజా జ్యోతి)24
సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు



జలకళ సంతరించుకుంది వర్షాలు పడడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు కప్పల వాగు తుంపెల్లి, కొండాపూర్ గడ్కోల్ రామడుగు కొండూరు చిన్నవల్గొట్ గ్రామాల నుండి ప్రవహిస్తుంది ఆ గ్రామాల రైతులు సంతోషపడ్డారు.

# కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను వేగవంతం చే యాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 25, (ప్రజా జ్యోతి ): కుంటాల రిసార్ట్స్ నులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించా రు.ఆదిలాబాద్ జిల్లా నేరడి గొండ మండలంలోని జలపా తానికి





సమీపంలో రూ. 3.5 కోట్ల వ్యయంతో చేపట్టిన కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మంగళవారం పరిశీ లించారు. ఈ పర్యటనలో పనుల ప్రగతిని సమీక్షించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సం దర్భంగా అధికారులతో కలె క్టర్ మాట్లాడుతూ, రిసార్ట్స్ ప్రాంగణంలో పర్యాటకులకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, అదనపు సౌకర్యాలపై తక్షణమే ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బోటింగ్ పా యింట్ వద్ద పటిష్టమైన ఫె న్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, భద్రతా ప్రమాణాల పై తగిన చర్యలు తీసుకోవా లని సూచించారు. పనుల ను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అనంతరం వన మహోత్స వం కార్యక్రమంలో భాగంగా రిసార్ట్ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశా రు. ఈ పర్యటనలో టూరి జం డెవలప్‌మెంట్ కార్పొరే షన్ డిప్యూటీ ఇంజనీర్ ఆం జనేయులు, జిల్లా టూరిజం అధికారి రవి కుమార్, ట్రైబ ల్ వెల్ఫేర్ అధికారి తానాజీ, డిఆర్డీఓ రవీందర్, ఇతర అ ధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.


# తెలంగాణ మోడల్‌లో కులగణన

**జనగణనలో కులగణన విధానం సరిగా లేదు**

**ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు**

**ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ**

న్యూఢిల్లీ,ఆగస్టు 25(ప్రజాజ్యోతి): జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో



కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందిం చాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖాల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి.

2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# బ్రాండ్ తెలంగాణను ప్రపం చస్థాయిలో బలోపేతం చేసే లా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

**రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**పర్యాటక ప్రాంతాలను ప్రా ధాన్యతా ప్రాతిపదికన అభి వృద్ధి చేయాలి**

**30న జరిగే నీట్-పీజీ పరీక్ష కు అన్ని ఏర్పాట్లుపటిష్టంగా చేపట్టాలి**

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 25, (ప్రజా జ్యోతి ): తెలంగాణను దేశ, విదేశీ ప ర్యాటకులకు ఆకర్షణీయమై న గమ్యస్థానంగా తీర్చిదిద్ది బ్రాండ్ తెలంగాణను ప్రపం చస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సా రించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జా జ్జు జిల్లా కలెక్టర్లను ఆదేశిం చారు. మంగళవారం హైద రాబాద్ నుండి రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి వర్షా భావ పరిస్థితులు,నీట్-పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాల పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చే సిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చే యాలని, ప్రతి జిల్లాలోని ప ర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృ ద్ధికి ప్రణాళికలు రూపొందిం చాలని సూచించారు. యా దాద్రి, భద్రాచలం, బాసర, వరంగల్, ఆలంపూర్, కీసరగుట్ట, కల్వకుర్తి, మెదక్, నల్గొండ, పోచంపల్లి, కరీంన గర్, చార్మినార్, గోల్కొండ, మేడిగడ్డ, పాఖల్,




మణు గూరు, కవాల్, ఏటూరునా గారం, వేదురుకొండ, నాగా ర్జునసాగర్,మహబూబ్‌నగర్, నార్సాపూర్, చేర్యాల త దితర ప్రాంతాలతో పాటు బుద్ధ వాటర్ ట్రెయిల్ స ర్క్యూట్, బౌద్ధ సర్క్యూట్ లను సమగ్ర పర్యాటక గమ్య స్థానాలుగా అభివృద్ధి చే యాలని సూచించారు. ప ర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శు భ్రత, సూచిక బోర్డులు, ఇత ర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని ఆదేశిం చారు. ప్రతి ప్రత్యేక పర్యాట క ప్రాంతానికి స్పష్టమైన అ భివృద్ధి కార్యాచరణ, బాధ్య తలు, కాలపరిమితి రూపొం దించి పనుల పురోగతిని క్ర మం తప్పకుండా సమీక్షిం చాలని సూచించారు. స్థాని క కళలు, హస్తకళలు, స్థాని క ఆహారం, సంస్కృతికి ప్రా ధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిం చాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించా లని తెలిపారు.ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్-పీజీ 2026 ప్రవేశ పరీక్ష పై సమీక్షి స్తూ, ప్రశాంతంగా, పారదర్శ కంగా నిర్వహించేందుకు అ న్ని ఏర్పాట్లు పూర్తి చేయాల ని అధికారులను ఆదేశించా రు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపా రు. పరీక్ష ఉదయం 9 గంట లకు ప్రారంభమై మధ్యా హ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చే పట్టాలని సూచించారు. వర్షాభవ పరిస్థితులపై సమీ క్షిస్తూ, రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చి వరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వా తావరణ నిపుణులు సూ చించినట్లు తెలిపారు. ఇప్ప టివరకు రాష్ట్రవ్యాప్తంగా సు మారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, గత వానాకాలంలో సుమా రు 1.38 కోట్ల ఎకరాల్లో సా గు జరిగినట్లు తెలిపారు. వ ర్షాభావ పరిస్థితుల నేపథ్యం లో పంటలు, సాగునీరు, తా గునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమై న ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశిం చారు. ఈ వీడియో కాన్ఫరె న్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత శాఖల అధి కారులతో హాజరై మాట్లాడు తూ, కుంటాల వాటర్ ఫా ల్స్ సమీపంలో జరుగుతు న్న కుంటాల రిసార్ట్ పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్ట్‌ను పీపీపీ విధా నంలో ఆపరేషనలైజ్ చేయ డానికి ఆసక్తిగల ఇన్వెస్టర్ల ను సంప్రదిస్తామని తెలిపా రు. హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుండి టూరిస్టు లు ఇక్కడికి వస్తారని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరె న్స్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, విద్యాశాఖ అధికారి మాధవి, డిఐఈఓ గణేష్, ఇతర అధికారులు తదితరులు, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

# వేటు పడింది!?

మొదటిపేజీ తరువాయి..

సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే



నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారుల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్దిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన .దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి గారు తెలిపారు ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్దిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. 27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర , 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ ( ఎల్ఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్/బి క్వార్టర్స్,పోచారం ( ఎల్ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు. క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు .ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం లో హయత్‌నగర్ గ్రామంలోని అమంగల్, గోషామహల్ నియోజకవర్గంలోని నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గంలోని జమిస్తాన్‌పూర్ (ఆర్టీసీ క్వార్టర్స్), చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడలో (ఫలక్‌నుమా సమీపంలో) ఇళ్లు నిర్మించేందుకు వీలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు ఇందిరమ్మ టవర్స్ కోసం సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాలకు వర్తింపజేసిన నిబంధనలే ఈ కొత్త దరఖాస్తులకూ వర్తిస్తాయన్నారు. ఇందిరమ్మ టవర్స్ ప్రత్యేకత కేవలం అపార్ట్‌మెంట్‌లో ఒక ఇల్లు ఇవ్వడంలోనే లేదని నగరంలో విలువైన భూమిపై ఒక కుటుంబానికి శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిపాదిత ఎ÷-లాట్ విస్తీర్ణం 525 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20?25 గజాల భూమిని లబ్దిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నామని ప్రాంతాన్ని బట్టి లబ్దిదారులకు అందే భూమి విలువ రూ.60 లక్షల నుంచి రూ.కోటికి పైగా ఉండనుందన్నారు.

# పోరాడుతాం



మొదటిపేజీ తరువాయి..

ఇవ్వలేదని, మీ యూపీఏ ప్రభుత్వం మీ కాంగ్రెస్ సీఎంలకి ఇవ్వలేదని గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొట్టాలని చూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి మరీ యువతను మోసం చేశారని అని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే



ఆయన ఆరోపించారు. ఇప్పుడు తెలంగాణకు రాకుండా రాహుల్ గాంధీ తప్పించుకు తిరుగుతున్నారని, 'అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు తొడుగుతా అన్నారట' అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు. 'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదిరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మామిలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి- బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దుతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967